# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 05 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 339/ పేజీలు : 8 / వెల : రూ.5/-




ఏపీలో ఉచిత బస్ ప్రయాణం త్వరలోనే.. కర్ణాటక సీఎంను కలిసిన ఏపీ మంత్రుల బృందం



## శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం..
# సామాన్య భక్తులకే ప్రాధాన్యం

- తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం
- తిరుపతిలోని శ్రీరామచంద్ర పుష్కరణి వద్ద వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ కేంద్రాల పరిశీలన..
- ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నాం..జనవరి 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వారాలు తెరిచే ఉంటాయి
- భక్తులు సంయమనం పాటించి స్వామివారిని దర్శించుకోవాలి : తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుపతిలోని శ్రీరామచంద్ర పుష్కరణి వద్ద వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ కేంద్రాలను జేఈవో గౌతమి, సీవీఎస్వో శ్రీధర్‌తో

2

# బాగా చదవండి..!!


## ఒక్కసారి ఉద్యోగం వస్తే మీ జీవితాలు మారతాయి : విద్యార్థులతో మంత్రి లోకేశ్

- ఏపీలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన విద్యా శాఖ మంత్రి
- కళాశాలలో కెమిస్ట్రీ, ఫిజిక్స్ ల్యాబ్‌లను పరిశీలించిన మంత్రి
- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నాం : నారా లోకేశ్

**అమరావతి:** ఏపీలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కళాశాలలో కెమిస్ట్రీ, ఫిజిక్స్ ల్యాబ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో లోకేశ్ మాట్లాడారు. బాగా చదువుకుంటే మంచి ఉద్యోగం వస్తుందని.. మంచి ఉద్యోగం వస్తే మీ కుటుంబాన్ని బాగా చూసుకోవచ్చని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు.



ఏపీలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.



## ఆంధ్ర అబ్బాయి.. జపాన్ అమ్మాయి..

కర్నూలు వేదికగా ఒక్కటైన ప్రేమ జంట..

ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడి ప్రేమగా మారింది. దీంతో ఇరువురు కుటుంబ పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకుంటున్నట్టుగా వరడు కీర్తి కుమార్ తెలిపారు. భారతీదేశ సంస్కృతి నచ్చడంతో అమ్మాయి కుటుంబ సబ్యులు పెళ్లికి ఒప్పుకున్నారని చెప్పారు. దీంతో వీరి పెళ్లి కర్నూలు లోని సీఎస్ఐ చర్చ్ లో ఇండియా, జపాన్ కుటుంబసభ్యుల మధ్య సందడిగా జరిగింది.


..2వ పేజీలో

## తెలంగాణపై పోలవరం
# ప్రాజెక్టు ప్రభావం..!

### అధ్యయనానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

- పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలి
- ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలి..నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలి
- భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపై ఈ బృందం అధ్యయనం చేయనుంది
- 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చింది
- ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని.. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవు
- తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలి..గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తిశాఖకు లేఖలు రాయాలి

**హైదరాబాద్:** పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని



అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపై ఈ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని.. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తిశాఖకు లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.



## చైనాలో హెచ్‌ఎంపీవీ
# వైరస్..!!

- అప్రమత్తమైన తెలంగాణ వైద్యారోగ్యశాఖ
- చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది
- ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచన
- జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలి
- హెచ్‌ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయి
- వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు..
- వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది
- చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ

**హైదరాబాద్:** చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో

..2వ పేజీలో

## జనసేన బలోపేతంపై పవన్ కల్యాణ్
# ఫుల్ ఫోకస్..!!

### ఆంధ్రప్రదేశ్‌లో జనసేన పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కీలక అడుగులు

- ఇప్పటికే ఏపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న జనసేన అధినేత..
- క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకోవడంపై కూడా దృష్టి పెట్టారు..
- ఏపీలో అధికారంలోకి వచ్చిన తరువాత జనసేనను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్ళేలా చర్యలు
- మార్చి 12, 13, 14 తేదీల్లో పిఠాపురం నియోజకవర్గంలో జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవ ప్లీనరీ సమావేశాలు.... జనసేన బలంగా ఉన్న ప్రాంతాలపైనే దృష్టి..
- జనసేన బలం ఎక్కువగా ఉన్న ఉత్తరాంధ్ర, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలపైనే పవన్ దృష్టి
- రాబోయే రోజుల్లో మరిన్ని మెరుగైన ఫలితాలు రాబట్టుకోవచ్చనే ధీమాతో జనసేనాని..
- అధికారంలోకి వచ్చిన తరువాత పవన్ కల్యాణ్ దూకుడు తగ్గిందనే చర్చ మొదలైంది
- ప్లీనరీతో పార్టీలో ఉత్సాహం నింపే ప్లాన్...ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

2లో

ఆంధ్రప్రదేశ్‌లో జనసేన పార్టీని మరింత పటిష్టం చేసేందుకు ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే ఏపీ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న జనసేన అధినేత.. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకోవడంపై కూడా దృష్టి పెట్టారు. ఏపీలో అధికారంలోకి వచ్చిన తరువాత జనసేనను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎలా అనే అంశంపై పార్టీ నేతలతో సమాలోచనలు జరుపుతున్న పవన్ కల్యాణ్.. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పార్టీ ప్లీనరీని గ్రాండ్‌గా నిర్వహించేందుకు ప్లాన్ చేశారు. ఇందు

జనసేన ప్లీనరీకి ప్లేస్, టైమ్ ఫిక్స్ అయ్యింది. మార్చిలో మూడు రోజుల పాటు ప్లీనరీ నిర్వహించాలని పవన్ కల్యాణ్ నిర్ణయించారు. మార్చి 12, 13, 14 తేదీల్లో పిఠాపురం నియోజకవర్గంలో జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవ ప్లీనరీ నిర్వహించనున్నారు. అయితే, ఈసారి ప్లీనరీ సమావేశాల వెనుక జనసేనాని వ్యూహాలు గతానికి భిన్నంగా ఉన్నాయనే టాక్ వినిపిస్తోంది.



కోసం తాను ప్రాతినిథ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకున్నారు జనసేనాని. మార్చి 12, 13, 14 తేదీల్లో పిఠాపురం నియోజకవర్గంలో జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవ ప్లీనరీ సమావేశాలను నిర్వహించబోతున్నారు.

# జనసేన బలోపేతంపై పవన్ కల్యాణ్ ఫుల్ ఫోకస్..!!

(మొదటిపేజి తరువాయి)



**జనసేన బలంగా ఉన్న ప్రాంతాలపైనే దృష్టి..** ప్లీనరీ నిర్వహణపై విజయవాడలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఇందులో ఈ నిర్ణయం తీసుకున్నారు. జనసేన బలం ఎక్కువగా ఉన్న ఉత్తరాంధ్ర, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలపైనే పవన్ ఎక్కువగా దృష్టి పెట్టారని టాక్ వినిపిస్తోంది. అక్కడ పార్టీని పటిష్టం చేసుకుంటే.. రాబోయే రోజుల్లో మరిన్ని మెరుగైన ఫలితాలు రాబట్టుకోవచ్చనే ధీమాతో జనసేనాని ఉన్నారని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. మరోవైపు గతంలో అధికారంలో లేకపోయినా జనసేన పార్టీ ఆవిర్భావ సభల్ని పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించిన సందర్భాలు ఉన్నాయి. ఆవిర్భావ సభల్లో పవన్ ప్రసంగాలు కూడా ఘాటుగా ఉండేవి. అయితే అధికారంలోకి వచ్చిన తరువాత పవన్ కల్యాణ్ దూకుడు తగ్గిందనే చర్చ మొదలైంది.

**ప్లీనరీతో పార్టీలో ఉత్సాహం నింపే ప్లాన్...** ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు, అభిమానుల్లో మళ్లీ ఉత్సాహం నింపేందుకు పవన్ ప్లీనరీని వాడుకునే అవకాశం ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. మరోవైపు ఏపీలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. మిత్రపక్షాలతో సఖ్యత కొనసాగిస్తూనే జనసేనను బలోపేతం చేసుకోవడంపై పవన్ కల్యాణ్, పార్టీ నేతలు దృష్టి పెట్టారు. ఆ దిశగానే ముందుకు సాగుతున్నారు. మరోవైపు భవిష్యత్తులో రాజకీయ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా పార్టీని బలోపేతం చేసుకోవాలని పవన్ ప్లాన్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఒక్క రోజు జరగాల్సిన పార్టీ ఆవిర్భావ సభను కాస్తా ప్లీనరీగా మార్చి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్లీనరీ సందర్భంగా పార్టీలో చేరికలు కూడా ఉంటాయనే చర్చ జరుగుతోంది.

### శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం..

## సామాన్య భక్తులకే ప్రాధాన్యం

**(మొదటిపేజి తరువాయి)** కలిసి ఆయన పరిశీలించారు. ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామన్నారు. జనవరి 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వారాలు తెరిచే ఉంటాయని భక్తులు సంయమనం పాటించి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యత కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## ఆంధ్ర అబ్బాయి.. జపాన్ అమ్మాయి..

### కర్నూలు వేదికగా ఒక్కటైన ప్రేమ జంట

**ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడి ప్రేమగా మారింది. దీంతో ఇరువురు కుటుంబ పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకుంటున్నట్టుగా వరడు కీర్తి కుమార్ తెలిపారు. భారతీదేశ సంస్కృతి నచ్చడంతో అమ్మాయి కుటుంబ సభ్యులు పెళ్లికి ఒప్పుకున్నారని చెప్పారు. దీంతో వీరి పెళ్లి కర్నూలు లోని సీఎస్ఐ చర్చ్ లో ఇండియా, జపాన్ కుటుంబసభ్యుల మధ్య సందడిగా జరిగింది.**

కర్నూలులో జపనీస్ సందడి చేశారు. కర్నూలు కు చెందిన అబ్బాయి, జపాన్ దేశానికి చెందిన అమ్మాయి ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరి పెళ్లికి విచ్చేసిన జపాన్ యువతీ



యువకులు కర్నూలు నగరంలో సందడి చేశారు. కర్నూలుకు చెందిన కీర్తి కుమార్ జపాన్ దేశంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నారు. తాను పనిచేస్తున్న కంపెనీ లోనే జపాన్ కి చెందిన రింకా పనిచేస్తుండంతో ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడి ప్రేమగా మారింది. దీంతో ఇరువురు కుటుంబ పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకుంటున్నట్టుగా వరడు కీర్తి కుమార్ తెలిపారు. భారతీదేశ సంస్కృతి నచ్చడంతో అమ్మాయి కుటుంబ సభ్యులు పెళ్లికి ఒప్పుకున్నారని చెప్పారు. దీంతో వీరి పెళ్లి కర్నూలు లోని సీఎస్ఐ చర్చ్ లో ఇండియా, జపాన్ కుటుంబసభ్యుల మధ్య సందడిగా జరిగింది.

## వచ్చే ఐదేళ్లలో అగ్రి-టెక్ రంగంలో 80 వేల కొత్త ఉద్యోగాలు..

### తెలుగు రాష్ట్రాలదే సింహభాగం!

**ముంబై :** భారత్‌లో అగ్రి–టెక్ రంగం వచ్చే ఐదేళ్లలో 60 నుంచి 80 వేల వరకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని టీమ్‌లీజ్ సర్వీసెస్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. వ్యవసాయ రంగంలో ప్రతీ అవసరాన్ని అగ్రి–టెక్ సెక్టార్ తీర్చగలదని ఆయన ధీమా వ్యాక్తం చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, నీటి పారుదల పురోగతి నుంచి అధునాతన వ్యవసాయ యంత్రాలకు యాక్సెస్, వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడానికి మార్కెట్ అనుసంధానాలను అందించడం వరకు వ్యవసాయానికి సంబంధించిన ప్రతి అంశాన్ని అగ్రిటెక్ పరిష్కరిస్తుందని టీమ్‌లీజ్ సర్వీసెస్ చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ సుబ్బురథినమ్ వెల్లడించారు. క్రెడిట్, ఇన్సూరెన్స్, డిజిటల్ చెల్లింపు పరిష్కారాలను అందించడం ద్వారా ఆర్థిక అంతరాలను పూడ్చడం, వాతావరణ సూచనలు, తెగుళ్లు, వ్యాధుల అంచనాలు, నీటిపారుదల హెచ్చరికలు వంటి వాటిపై రియల్ టైమ్ సలహా సేవలను ఈ రంగం రైతులకు అందిస్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో అగ్రిటెక్ రంగంలోని సాంకేతిక, కార్యాచరణ, నిర్వాహక రోల్స్‌తోపాటు పలు విభాగాల్లో సుమారు 1 లక్ష మంది ఎంప్లయిస్ ఉన్నారు. వచ్చే ఐదేళ్లలో ఈ రంగంలో 60 నుంచి 80 వేల కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించగలదని అన్నారు. అయితే ఈ ఉద్యోగాలన్నీ ఏఐ డెవలప్‌మెంట్, టెక్నాలజీ, సప్లై చైన్ మేనేజ్‌మెంట్, సస్టైనబుల్ ఫార్మింగ్ సొల్యూషన్ వంటి అధునాతన సాంకేతికత నైపుణ్యాలతో ముడిపడి ఉన్నాయని సుబ్బురథినం చెప్పారు. అలాగే పలు అగ్రిటెక్ ఉద్యోగాలు కాలానుగుణంగా ఉండవని స్పష్టం చేశారు. అందుకు కారణం.. ఈ రంగం సాంకేతిక ఆవిష్కరణలు, విశ్లేషణలు, నిరంతర కార్యాచరణ మద్దతుపై దృష్టి పెడుతున్నాయని వివరించారు.

### విరబూసిన బ్రహ్మ కమలాలు..

## నిజమేనా.. ఒక్క చెట్టుకు ఇన్నా?

**బ్రహ్మకమలం పుష్పం అంటే హిందువులకు అతి ప్రాధాన్యమైన పుష్పం. ఒక మొక్కను సంవత్సరం అంతా జాగ్రత్తగా పెంచితే ఏడాదికి కేవలం ఒక పువ్వు మాత్రమే పూస్తుంది. అలా పూసే ఒక్క బ్రహ్మకమలాన్నే అదృష్టపుష్పంగా భావిస్తారు. బ్రహ్మకమలం కోసి దేవుడు సన్నిధిలో ఉంచి తమ కోరికలు దేవుడికి చెప్పుకుంటే కోరిన కోర్కెలు తీరతాయని హిందువుల విశ్వాసం. సంవత్సరానికి ఒక్కసారి ఒక్క పువ్వు మాత్రమే పూసే ఈ బ్రహ్మకమలం మొక్కను అత్యంత జాగ్రత్తగా పెంచుతూ ఆ మొక్కకు బ్రహ్మకమలం పుష్పం ఎప్పుడు పూస్తుందా అని నిత్యం ఎదురు చూస్తూనే ఉంటారు.**



హిమాలయాల్లో అధికంగా ఉండే ఈ బ్రహ్మ కమలం మొక్కలు ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఎక్కువ పెంచుతుంటారు. బ్రహ్మ కమలం ఉత్తరాఖండ్ రాష్ట్ర అధికారిక పుష్పంగా ఉంది. ఇటీవల కాలంలో ఈ మొక్కలను పలువురు హిందువులు తమ పెరట్లో వేసుకొని అతి సున్నితంగా పెంచుతున్నారు. ఆ మొక్కకు నిత్యం పూజలు సైతం చేస్తున్నారు. బ్రహ్మ కమలం అంటే సాక్షాత్తు బ్రహ్మ అంశతో జన్మించిన పుష్పంగా భావిస్తారు. బ్రహ్మ కమలం పుష్పించిందంటే ఆరోజు ఆ కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు ఉండవు. బ్రహ్మ కమలం వికసించిన రోజు మొక్కకు ప్రత్యేక పూజలు చేసి బ్రహ్మ కమలాన్ని కోసి దేవాలయంలో స్వామివారి పాదాల వద్ద ఉంచి తమ కోరికలు చెప్పుకుంటారు. అలా హిందువులలో బ్రహ్మ కమలంకు ప్రత్యేక విశిష్టత ఉంది. అంతటి ప్రాధాన్యత గల బ్రహ్మకమలం ఇప్పుడు విజయనగరం జిల్లా బొబ్బిలిలోని వ్యాపారి కొత్తా రాజా ఇంట్లో వికసించింది. అయితే ఆ మొక్కకు ఒకటి, రెండు కాదు ఏకంగా 39 బ్రహ్మ కమలాలు ఒకేరోజు పోశాయి. ఎప్పటిలాగే తెల్లవారుజామున పెరట్లోకి వెళ్లే సరికి బ్రహ్మ కమలం మొక్కకు పూసిన 39 పుష్పాలు చూసిన కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి లోనయ్యారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు పెద్దఎత్తున తరలివచ్చి బ్రహ్మ కమలాలను ఆసక్తిగా తిలకించారు. కేవలం ఒక పువ్వు మాత్రమే పూసే బ్రహ్మకమలం తమ ఇంట్లో మాత్రం 39 పుష్పాలు పూసిందంటే అంతకన్నా అదృష్టం ఏముంటుందని మురిసిపోతున్నారు. దీంతో ప్రత్యేక పూజలు చేసి ఆ పుష్పాలను తొలగించి దేవాలయంలో స్వామివారి పాదాలు వద్ద ఉంచారు. ఒక పుష్పం పూస్తేనే ఎంతో మేలు జరుగుతుందని భావించే తమకు ఏకంగా 39 పుష్పాలు ఒకేరోజు పోశాయని, బ్రహ్మ తమ పట్ల అనుగ్రహించాడని, తమకు ఇక సిరులు కురుస్తాయని తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు మొక్క యజమాని కొత్తా రాజా కుటుంబసభ్యులు.

### ఏపీలో ఉచిత బస్ ప్రయాణం త్వరలోనే.. కర్ణాటక సీఎంను కలిసిన ఏపీ మంత్రుల బృందం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం హామీని త్వరలోనే నెరవేరుస్తామని హెూం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం బెంగళూరులో పర్యటిస్తోంది.. ఈ సందర్భంగా ఉచిత బస్ ప్రయాణం గురించి సమగ్రంగా తెలుసుకునేందుకు కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధారామయ్య, రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి సహా రవాణా శాఖ ఉన్నతాధికారులతో సమావేశమైనట్లు హెూంమంత్రి అనిత తెలిపారు.. మహిళలకు ఫ్రీ బస్ స్కీమ్ ను విజయవంతంగా అమలుచేస్తున్న కర్ణాటక సీఎం సిద్ధారామయ్యకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఉచిత బస్ ప్రయాణం.. పలు విషయాలపై చర్చించారు. అనంతరం ఏపీ రవాణా శాఖ మంత్రి నేతృత్వంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో కలిసి హెూంమంత్రి అనిత బెంగళూరులోని శాంతినగర్ బస్ డిపోను పరిశీలించారు. అనంతరం డిపోలోని కొత్త బస్‌లో ప్రయాణించి ప్రయాణికులతో హెూంమంత్రి ముచ్చటించారు. ఈ పథకం ద్వారా మహిళలకు కలిగిన లబ్ధి గురించి వారినే నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం హెూంమంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ..ఆర్థిక లోటున్నా మహిళా సాధికారతకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. సూపర్ సిక్స్ హామీలలో కీలకమైన ఈ పథకం అమలులో భవిష్యత్ లో లోటుపాట్లు రాకూడదనే సీఎం ఆదేశాల ప్రకారం అధ్యయనం చేస్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

# మగ లెక్చరర్లు మాకొద్దు..

### లేడీ లెక్చరర్లను నియమించండి.. రోడ్డెక్కిన విద్యార్థినులు..!

**కర్నూలు జిల్లాలోని ఓ ప్రభుత్వ గురుకుల కళాశాలలో పనిచేసే లైబ్రేరియన్ కామపిశాచుగా మారాడు. విద్యార్థులను పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు లైబ్రేరియన్‌కు దేహశుద్ధి చేశారు. మగ లెక్చురర్ల స్థానంలో తమకు ఆడ లెక్చురర్లను నియమించాలని కోరుతూ ఆందోళన చేపట్టారు.**

కర్నూలు జిల్లాలోని ఓ ప్రభుత్వ గురుకుల కళాశాలలో పనిచేసే లైబ్రేరియన్ కామపిశాచుగా మారాడు. విద్యార్థి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు లైబ్రేరియన్‌కు దేహశుద్ధి చేశారు. సదరు లైబ్రేరియన్‌పై చర్యలు తీసుకోవాలంటూ జాతీయ రహదారిపై విద్యార్థినిలు, విద్యార్థి సంఘాల నాయకులు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ ఘటన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం బనవాసి ఏపీఆర్జేసీలో చోటు చేసుకుంది. బనవాసి దగ్గర ఉన్న ఏపీఆర్జేసీ గురుకుల కళాశాలలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్న మద్దిలేటి ఇంటర్ చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. దీని పట్ల ఆ విద్యార్థిని కళాశాల ప్రిన్సిపల్, మహిళా అధ్యాపకులకు ఫిర్యాదు చేసింది. ప్రిన్సిపల్ నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆ విద్యార్థిని తన తల్లిదండ్రులకు జరిగిన సంఘటన గురించి తెలిపింది. విద్యార్థి తల్లిదండ్రులు కళాశాలకు చేరుకొని తమ బిడ్డ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన లైబ్రరీయన్‌కు దేహశుద్ధి చేశారు ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు లైబ్రేరియన్ పై ఫోక్స్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గతంలో కూడా లైబ్రరీ మద్దిలేటి, మరికొందరు పురుష సిబ్బంది అక్కడ చదువుకున్న విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు వెలుగులోకి వస్తున్నాయి. అక్కడ రక్షణ లేదంటూ కొందరు విద్యార్థులను వారి తల్లిదండ్రులు తమ ఇళ్లకు తీసుకెళ్లిపోయారు. మరో రెండు నెలల్లో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఉండడంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గతంలో కూడా పురుష లెక్చలర్లు విద్యార్థులను పట్ల ఆసభ్యంగా ప్రవర్తించే వారని విద్యార్థినులు కంటతడి పెట్టారు. ఉన్నతాధికారుల స్పందించి మహిళల కళాశాలలో పురుష లెక్చరర్లను బదిలీ చేసి.. వారి స్థానంలో మహిళా లెక్చరర్లు మాత్రమే క్లాసులు జరిపేలా చర్యలు చేపట్టాలని విద్యార్థినులు ఆందోళన చేపట్టారు. కర్నూలు జిల్లా గురుకుల కాలేజీలో ముద్దు పెట్టాలని, హగ్ చేసుకోవాలని ఇంటర్ విద్యార్థినులను లైంగికంగా వేధించిన సంఘటన పట్ల ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఫోక్స్ చట్టం కింద లైబ్రేరియన్ మద్దిలేటి అరెస్టు కాగా.. మొత్తం సంఘటనకు బాధ్యుడిగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ గుప్తాను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

### సార్లొస్తున్నారని బంగారంలాంటి

## చెట్లు నరికేశారు..!

**బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో చెట్ల నరికివేత వృక్షో రక్షతి రక్షిత అన్న నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు అధికారులు. పచ్చని చెట్లను నరికివేస్తున్నారు. మచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉన్న చెట్లను నరికి వేశారు. దీంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో విలువ వృక్షాల ను అధికారులు నరికి వేయి ంచడం చర్చనీయాంశంగా మారింది. వృక్షో రక్షతి రక్షిత అన్న నిబంధనలకు తూట్లు పొడుస్తూ.. ఏపుగా పెరిగిన చెట్లను నరికివేశారు అధికారులు. బెల్లంపల్లి ఎంపిడివో కార్యాలయం ముందు నిర్మించిన మహిళా శక్తి క్యాంటీన్ ఓపెనింగ్ కు నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు వస్తున్నారంటూ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉన్న దాదాపు 10 నుంచి 15 చెట్లను నరికి వేయించారు. టేకు చెట్లతో పాటు విలువైన భారీ వృక్షాలను నేల మట్టం చేశారు. విచిత్రమేమంటే అదే చోట ప్రజాప్రతినిధులతో మొక్కలు నాటాలనే ఆలోచనలో అధికారులు ఉండటం అందరిని ముక్కున వేలేసుకునేలా చేస్తోంది. పర్యావరణ పరిరక్షణ కు నాంది పలికే చెట్లను నరికి వేయడం పట్ల స్థానికుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. చెట్లు నరికి వేయించే ముందు అటవీశాఖ అనుమతి తీసుకోవాల్సి ఉన్నా.. సదరు ఎంపిడివో అధికారి మాత్రం తనదే రాజ్యం అన్నట్లుగా భారీ వృక్షాలను నరికి వేయించారనే చెప్తున్నారు ఎంపిడివో కార్యాలయ సిబ్బంది.

### ఇక చైనా మాంజా అమ్మితే జైలుకే..

## 15 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు!



రెండు రోజుల్లో ఏడు మంది పీకల్ని కోసిన చైనా మాంజా విషయాన్ని టీవీ9 ప్రధానంగా టేకప్ చేసింది. చైనా మాంజాపై నిషేధం ఉన్న విచ్చలవిడిగా జరుగుతున్న అమ్మకాలను ఎండగట్టింది. చైనా మాంజా ఏడు మంది ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం తెచ్చిందో సవివరంగా చూపించింది. దాని ఫలితంగా అధికారులు కదిలారు. పతంగులకు, మాంజాల హెూల్‌సేల్ విక్రయాలకు కేరాఫ్‌గా ఉన్న అఫ్జల్‌గంజ్, మంగళ్‌హాట్, ఓల్డ్‌సిటీలోని ఇతర ప్రాంతాల్లో పోలీసులు దాడులు నిర్వహించారు. పదిలక్షల విలువైన సరుకును సీజ్ చేశారు. గాజుపూత, కెమికల్స్ ఉండే చైనా మాంజా అమ్మవద్దని నిబంధనలు ఉన్నా ఎందుకు విక్రయిస్తున్నారంటూ కేసులు పెట్టారు. ఇందులో భాగంగా 15 మందిని అరెస్ట్ కూడా చేశారు పోలీసులు. పతంగులు కాగితంతోనే చేస్తారు కావచ్చు. కానీ దాన్ని ఎగరేసే దారం విషయంలో మాత్రం చాలామంది చైనామాంజాను వాడుతున్నారు. దానికి ఉన్న గాజుపూత, కెమికల్ పూతలతో అవి షార్ప్‌గా మారతాయి. ఎంత షార్ప్ అంటే.. వేగంగా బైక్‌పై వెళ్తున్న వ్యక్తి మెడకు ఆ మాంజా తగిలిందీ అంటే.. అంతే సంగతులు. పీక తెగుతుంది. ఈ చైనా మాంజా కారణంగా ప్రతి సంక్రాంతి సమయంలో ఎంతో మంది చనిపోతున్నారు. తీవ్రంగా గాయపడిన వారు ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ మాంజాతో పతంగులు ఎగురవేసే వారికి కూడా అనేక గాయాలవుతున్నాయి. అయినా మార్కెట్‌లో మాత్రం చైనా మాంజా విక్రయానికి మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. ఈ వారంలోనే హైదరాబాద్‌లో ఇలాంటివి మూడు నాలుగు చోట్ల ప్రమాదాలు జరిగాయి. ఇక పతంగుల సీజన్‌లో అయితే వందలాది పక్షులు ఈ మాంజాకు బలవుతున్నాయి. అందుకే చైనా మాంజాపై కోర్టులు, ప్రభుత్వాలు నిషేధం విధించాయి. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని వ్యాపారస్తులను హెచ్చరించారు. కైట్స్ షాప్ నిర్వాహకులు పోలీసుల హెచ్చరికలను పట్టించుకోని పక్షంలో జైలుపాలు అవ్వాల్సిన పరిస్థితులు కూడా ఉంటాయని సూచించారు. ఇందుకు ప్రజలు కూడా పూర్తి బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ప్రజలే దీన్ని ఒక బాధ్యతగా వహించి పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు. అంతేకాకుండా, ఇంట్లో పిల్లలు గాలిపటాలు ఎగురవేసే సమయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. దాంతో పాటు చైనా మాంజా విక్రయాలను అరికట్టేలా చర్యలపై టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాస్ రావు వివరించారు. సంక్రాంతి పండుగ సమయంలో చైనా మాంజా గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్..!!

### అప్రమత్తమైన తెలంగాణ వైద్యారోగ్యశాఖ

హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. హెచ్‌ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.

**వ్యాప్తి ఇలా..** దగ్గు, తుమ్ము వల్ల వెలువడే తుంపర్లు .. వైరస్ బారిన పడిన వ్యక్తులతో సన్నిహితంగా మెలగడం,



కరచాలనం, తాకడం వంటి చర్యలు.. వైరస్ వ్యాపించిన ప్రాంతాలను తాకిన తర్వాత నోరు, ముక్కు, కళ్లను తాకితే

**నివారణ ఇలా..** చిన్నపాటి ముందుజాగ్రత్త చర్యలతో ఈ వైరస్ దరిచేరకుండా చూసుకోవచ్చు. సబ్బుతో 20 సెకండ్ల పాటు తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలి శుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని తాకకుండా చూసుకోవాలి వైరస్ బారినపడిన వ్యక్తులకు దూరం పాటించాలి తరచూ తాకాల్సి వచ్చే పరిసరాలను శుభ్రం చేసుకోవాలి వైరస్ బారినపడిన వారు దగ్గు, తుమ్ము వచ్చేప్పుడు నోరు, ముక్కును కవర్ చేసుకోవాలి. ఆ తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలి ఆ వ్యక్తులు తమ వస్తువులను ఇతరులతో పంచుకోకుండా చూసుకోవాలి లక్షణాలు కనిపిస్తున్నప్పుడు నలుగురిలోకి వెళ్లడం కంటే ఇంట్లో రెస్ట్ తీసుకుంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. దానివల్ల వ్యాప్తికి అడ్డుకట్ట వేయవచ్చని చెప్తున్నారు.

సూర్య
అవినీతిపై సూర్య అస్త్రం
జాతీయ తెలుగు దినపత్రిక



### మండలంలో విద్యారంగ అభివృద్ధికి తగుచర్యలు తీసుకోవాలంటూ

# కర్నూలు ఎంపీకి ఏఐఎస్ఎఫ్ నేతల వినతిపత్రం

**డిఎన్టి హాస్టల్ పునః ప్రారంభానికి చర్యలు తీసుకోవాలి**

**మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటుకు కృషి చేయాలి**


**బీసీ బాలికల వసతి గృహ ఏర్పాటు చేయాలి**

**దేవనకొండ జనవరి 04సూర్య న్యూస్ :** మండలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ఒక చర్యలు తీసుకుని విద్యారంగ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు, భాస్కర్ లు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం దేవనకొండ కు వచ్చిన ఎంపీ పంచలింగాల బస్తిపాటి నాగ రాజును ఏఐఎస్ఎఫ్ మండల ప్రతినిధి బృందం కలిసి విద్యారంగ సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ... మండలంలో విద్యారంగ అభివృద్ధికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలోని 44 గ్రామాలకు కేంద్రబిందువైన దేవనకొండ నందు హాస్టల్ వసతి లేక విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే దుస్థితి దాపురించిందని అన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో మోడల్ స్కూల్ ఉన్నప్పటికీ దేవనకొండలో ఇప్పటివరకు మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేయలేదన్నారు. మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తే మెరుగైన విద్య ఇక్కడ ప్రాంత పేద విద్యార్థులకు అందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో బాలిక విద్య ప్రోత్సహించడంలో భాగంగా బీసీ బాలికల వసతిగృహాన్ని ఏర్పాటు చేసి బాలిక విద్యకు పెద్దపీట వేయాలన్నారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్య వైఖరి కారణంగా దేవనకొండ మండలం విద్యాభివృద్ధిలో చాలా వెనుకబాటుకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారము లో ఉన్న కూటమి ప్రభుత్వం దేవనకొండ మండల విద్యారంగ అభివృద్ధి పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని మండలంలో డిఎన్టి హాస్టల్ పునఃప్రారంభించడానికి తగు చర్యలు తీసుకోవాలని, అలాగే మండలంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని, బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని, అంతేకాకుండా యువకులు, విద్యార్థులు, వయోజన వృద్ధులు వారి అవసరార్థం క్రీడా ప్రాంగణ%శీ% కోసం స్థలం కేటాయించాలని వారు ఎంపీని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు సురేంద్ర, రవితేజ, రవీంద్ర, భరత్, తేజ, నాగరాజు, వీరేంద్ర, సుధాకర్, రఫీ, శంకర్, రామంజి తదితరులు పాల్గొన్నారు.





# ఎంపీడీవో తేజుష్ణ ని కలిసిన ఏపీవో మల్లేశ్వరి




**పామిడి జనవరి 04 సూర్య న్యూస్** పామిడి ఎంపీడీవో తేజుష్ణాన్ని కలిసిఏపీవో మల్లేశ్వరి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ ఈ సంవత్సరంలో మన విధులు సక్రమంగా నిర్వహించే ప్రజలకు సేవ చేస్తే రోజు నుంచి ఎప్పటికీ మనకి సుఖ సంతోషాలే ఏపీవో మల్లేశ్వరి ఇబ్బంది మాట్లాడుతూ ఈ సంవత్సరం మీరు చెప్పిన విధంగానే ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పనిచేసే సుఖ సంతోషంగా ఉంటాము కనుక అందుకోసమే తెలియజేస్తున్నామనారు.సి ఓ లు టి, ఏ, లు, ఫిల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

### కప్పట్రాళ్ల శ్రీమంతుడు ఆర్.కె రామకృష్ణను

# సంక్రాంతి సంబరాలకు ఆహ్వానం

**దేవనకొండ జనవరి 04సూర్య న్యూస్** మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామంలో జరగబోయే సంక్రాంతి సంబరాలకు గ్రామాన్ని దత్తత తీసుకున్న ఆర్ కె .రవికృష్ణ ఐపీఎస్, ఐజి,ఈగల్ ను గ్రామ ప్రజలు మరియు మహిళలు ఆహ్వానించడం జరిగింది. సందర్భంగా సంబరాలకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి, మహిళా సంఘాల గురించి మరియు సే ట్రీస్ ద్వారా జరుగుతున్న ఉద్యానవన తోటల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్రామంలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా కప్పట్రాళ్ల మహిళలు ఆర్థికంగా బలోపేతమై గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే స్థాయికి ఎదగాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలందరికీ బాగా చదివించాలి. రైతులు వ్యవసాయం ద్వారా మంచి లాభాలు పొందాలని కోరారు.ఈ సంక్రాంతి సంబరాలకు కుటుంబ సమేతంగా పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సే ట్రీస్ ప్రోగ్రామ్ మేనేజర్ బి నారాయణ, చింతమాను రవికుమార్, గ్రామ ఐక్య సంఘం లీడర్లు విజీ భవాని, ఫకూర్బి మరియు లక్ష్మీదేవులు పాల్గొన్నారు.





### ఎమ్మిగనూరు జాతర సందర్భంగా అధికారులతో సమీక్షా సమావేశం:-ఎమ్మెల్యే

**ఎమ్మిగనూరు టౌన్ జనవరి 04 సూర్య న్యూస్** ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జాతరకు తరలివచ్చే భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలన్న ఎమ్మెల్యే.. తాగునీళ్ళు, శౌచాలయాలు, ఎల్ఈడీ స్క్రీన్ తో పాటు డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.సమీక్ష సమావేశంలో మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు మరియు ఆలయ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.



# చదువులో రాణించు...! మంచి భవిష్యత్తును మలుచుకో...!

**ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే విరుపాక్షి**

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మరియు ప్రజా ప్రతినిధులు**









**ఏపీ స్టేట్ బ్యూరో జనవరి 04 సూర్య న్యూస్** విద్యార్థులు చదువులో రాణించడం వల్ల తమ మంచి భవిష్యత్తును తామునిర్ణయించుకునేందుకు అవకాశం ఉంటుందని ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. శనివారం మండల కేంద్రమైన చిప్పగిరి లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ వరదరాజులు అధ్యక్షతన కూటమి ప్రభుత్వం నూతనంగా అమలు చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే విరుపాక్షి, వైసీపీ కన్వీనర్ జూటూరు మారయ్య, స్థానిక సర్పంచ్ దాసరి గోవిందరాజులు, ఎంపీటీసీ రజిని లు విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది విద్యార్థులు ప్రజాప్రతినిధులకు ఘనంగా స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా చెడు అలవాట్లకు లోను కాకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చదువులో మంచి చదువును అభ్యసించడం వల్ల మీ భవిష్యత్తును బంగారు మయం చేసుకోవచ్చనీ తెలిపారు. విద్యార్థులు చదువులో ఏమాత్రం అలసత్వం వహించకుండా పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను వెళితే తల్లిదండ్రులకు మరియు మీకు బోధన అందించిన గురువులకు మంచి సత్ఫలితం ఇచ్చిన వారవుతారన్నారు. గతంలో ఇదే కళాశాలలో తరగతి గదులు లేకపోయినా చెట్ల కింద చదువుకొని చాలామంది విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధించి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారని విద్యార్థులకు గుర్తు చేశారు. వారిని ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో చదివి, గొప్ప ఉద్యోగాలను సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని మిమ్ములను కోరుతున్నామన్నారు. అదేవి ధంగా కళాశాల ప్రిన్సిపల్ వరదరాజులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ఎంతో ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ చిరంజీవి,నాయకులు ధర్మేంద్ర, పోతురాజు రాముడు,బోగేష్ స్వామి, తాసిల్దార్ ఇజాజ్ అహమ్మద్,ఎంఈఓ లు సావిత్రమ్మ, శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లతీఫ్, కళాశాల సిబ్బంది సుబ్రహ్మణ్యం, వసంత,కిరణ్మయి,సరళ దేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### టెండర్ల దశకు చేరిన కాకినాడ- శ్రీకాకుళం

# పైపులైన్ ప్రాజెక్ట్

**ఫలించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి**

**ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో జనవరి04 సూర్య న్యూస్** ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి ఫలించింది. కాకినాడ నుండి శ్రీకాకుళం వరకు సహజవాయువు పైప్‌లైన్ ప్రాజెక్ట్ పనులకు అడుగు ముందుకు పడింది. ఈ పైప్ లైన్ బాధ్యత తీసుకుని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని పెట్రోలి యం మరియు సహజ వాయువు నియంత్రణ మం డలి చైర్మన్ అనిల్ కుమార్ జైన్ ను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గత ఏడాది అక్టోబరు 21న స్వయంగా కలిసి విజ్ఞప్తి చేసి, వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ప్రాజెక్టు పురోగతికి సంబంధించి పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ మండలి కార్యదర్శి అంజన్ కుమార్ మిశ్రా లేఖ ద్వారా లిఖితపూర్వకంగా గురువారం సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఈ పైప్‌లైన్ ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, కాకినాడ నుండి శ్రీకాకుళం వరకు సహజ వాయువు పైప్‌లైన్ వేసే బాధ్యత గెయిల్‌కు ఇవ్వాలనే అభ్యర్థనను పెట్రోలియం మరియు సహజవాయువు నియంత్రణ మండలి పరిగణలోకి తీసుకుంది. తద్వారా ఇప్పటికే వేసిన పైప్ లైన్ ను ఆంధ్రప్రదేశ్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ స్వాధీనం చేసుకుంది. పైప్ లైన్ విషయం చర్చించిన బోర్డు 290 కి.మీల కోసం అధికారిక బిడ్డింగ్ ప్రక్రియను ప్రారంభించింది. ఈనెల 17 న ప్రీ-బిడ్ కాన్ఫరెన్స్, ఏప్రిల్ 14 లోపు బిడ్ సమర్పణకు, ఏప్రిల్ 16 సాంకేతిక బిడ్ ప్రారంభ తేదీతో పైప్ లైన్ పనులకు టెండర్లు పిలిచారు.పైప్ లైన్ ప్రాజెక్టుకు సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వానికి మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.




### దగ్ధమైన గడ్డివాము స్థలాన్ని పరిశీలించిన...

# ఆలూరు సిఐ వెంకటాచలపతి





**హొళగుంద జనవరి 04సూర్య న్యూస్:** మండలంలోని హెబ్బటం గ్రామంలో అనుమానాస్పదంగా అగ్నికి ఆహుతైన గడ్డివాములను శనివారం ఆలూరు సిఐ బి.వెంకటాచలపతి హొల్గుంద మండల ఎస్సై బాల నరసింహులుతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా హెబ్బటం గ్రామానికి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి గ్రామస్తులతో కలిసి గడ్డివాములు దగ్ధం కావడానికి గల కారణాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే గడ్డివాములు కాలిపోవడానికి గల కారణం గురించి విచారణ జరిపి ఆలూరు ఫైర్ ఆఫీసర్ ఎస్.ఎం.డి.ఖాద్రితో కలిసి విచారణను చేపట్టారు. విచారణ జరిపి పరీక్షించిన మరియు పరిశీలించిన విషయాలను తమపై అధికారులకు నివేదిక ద్వారా పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో హొలగుంద ఎస్సై తోపాటు ట్రైనీ ఎస్ ఐ మహబూబ్ బాషా, మండల పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

### హైందవ శంఖారావం బహిరంగ సభ వెళ్లే

# బస్సులకు కట్టే వాహన బ్యానర్ ఆవిష్కరణ




**దేవరపల్లి జనవరి 04 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పల్లంట్ల గ్రామంలో విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ఆదివారం నాడు ఉదయం జనవరి 5వ తేదీ న విజయవాడ లో నిర్వహించే విశ్వహిందూ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ నిర్వహించే హైందవ శంఖారావం బహిరంగ సభ వెళ్లే బస్సులకు కట్టే వాహన బ్యానర్ ను దేవరపల్లి మండల విశ్వహిందూ పరిషత్ కన్వీనర్ బలుసు సత్యనారాయణ ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయాల రక్షణ కోసం దేవాలయాలు ప్రతిపతి కోసం మండల వ్యాప్తంగా 25 బస్సులో హిందూ ఆధ్యాత్మిక సభ్యులు బయలుదేరి వెళ్లే ఏర్పాట్లు చేసినామని తెలియజేసినారు మరియు మండల వ్యాప్తంగా అనేక మంది హిందూ బంధువులు మరియు ఆలయాల కమిటీ సభ్యులు కార్లతో బయలుదేరి వెళుతున్నారని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో పల్లంట్ల వాహన ప్రముఖ కొంపెల్లి హరే రాంబాబు, బొల్లం వెంకటేశ్వరరావు, మొక్కపాటి శ్రీనివాసరావు, కురుకూరు వాహన ప్రముఖ మల్లెల వెంకట నారాయణ, లక్ష్మీపురం వాహన ప్రముఖ ముల్లపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### పేద విద్యార్థులకు బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్

# యూఎస్ఏ ఆర్థిక సహాయం

**నాయుడుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో లక్ష నలభై వేల రూపాయలు సహాయం**

**తిరుపతి /నాయుడుపేట జనవరి 04సూర్య న్యూస్ :** బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ యూఎస్ఏ ఆర్థిక సహాయంతో నాయుడుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ కార్యాలయంలో ముఖ్య అతిథులు రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మునిష్, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఎలెక్ట్ ఏం అనూష బీటెక్ ఫైనల్ ఇయర్ కావాలి, అనుప్రియ బీటెక్ ఫైనల్ ఇయర్ ఎస్ వి యూనివర్సిటీ తిరుపతి.. చదువులోనే కాకుండా అనేక రంగాల్లో రాణిస్తున్న ఈ చదువుల తల్లిలు ఆర్థిక సహాయార్థం రోటరీ క్లబ్ వారు ఒక్కొక్కరికి 70,000 చొప్పున ఇద్దరికీ ఒక లక్షా 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. నగదు రూపంలో నాయుడుపేట రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ పసల జయరాజు గోపాల్ మరియు క్లబ్ సభ్యుల సమక్షంలో విద్యార్థులకు సాల్వకప్పి మేము వచ్చి ఘనంగా సంబంధించి నగదు బహుమతిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మీరు ఇచ్చిన ఆర్థిక సహాయం మా చదువులకు ఎంతో మేలు జరుగుతుందని మాకంటూ స్తోమత వచ్చిన తర్వాత పదిమందికి ఇదేవిధంగా మీరు సహాయ సహకార అందిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో..ప్రెసిడెంట్ జయరాజ గోపాల్, కార్యదర్శి ఎన్.రామమోహన్,మునగాల కృష్ణారావు.,ప్రెసిడెంట్ ఎలెక్ట్, ఎ.నాగురాయహ్, సెక్రటరీ ఎలెక్ట్ బట్ట,సుబ్రహ్మణ్యం, పి డి జి .ముని గిరీష్, ఏజీ ఎలెక్ట్. రామకృష్ణ స్వరూప్. మరియు క్లబ్ సభ్యులు చంద్రశేఖర్ కృష్ణారావు,రామచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించింది

**టీడీపీ కూటమి ప్రభుత్వం విద్యారంగంలో విశేష సంస్కరణలు తీసుకువస్తుంది**

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని ప్రారంభించిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్**

**ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో జనవరి 04 సూర్య న్యూస్** గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, టిడిపి కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యారంగంలో విశేష సంస్కరణలు తీసుకువస్తుందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం అవుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 475 జూనియర్ కళాశాలలు ఉన్నాయని, 1,48,000 విద్యార్థులు ఉన్నారని, 400 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని, కూటమి ప్రభుత్వం 1800 కోట్లు ఖర్చు పెడుతుందన్నారు. విద్యాశాఖలో ప్రభుత్వం అనేక మార్పులు తీసుకురాబోతోందని, గత ప్రభుత్వం చేసిన తప్పులన్నింటిని సరిదిద్ది విద్యారంగాన్ని గాడిలో పెట్టేందుకు లోకేశ్ శ్రమిస్తున్నారన్నారు. డ్రాపవుట్స్ లేకుండా ప్రతి బిడ్డ స్కూలుకు వచ్చే విధంగా తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, నాడు - నేడు పేరుతో కోట్లు ఖర్చుపెట్టినా స్కూళ్లలో నాడు లేదు..నేడు లేదు. తల్లికి వందనం ద్వారా 20,వేలు కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు. విద్యార్థులు బయట సమాజంలో ఏమి జరుగుతుంది, ప్రభుత్వం ఏమి చేస్తుంది, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంత ఖర్చు పెడుతుందో విద్యార్థుల తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో, చింతలపూడి నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు. ముత్తారెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





సూర్య

ఆదివారం 05 జనవరి, 2025

# అనిగండ్లపాడులో రైతు సదస్సు

**జగ్గయ్యపేట జనవరి04 సూర్య న్యూస్ :** పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో శనివారం రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన జరిగింది. ఈ



కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు చార్టు మరియు వివిధ వ్యవసాయ నమూనాలను ప్రదర్శించారు. ఇందులో భాగంగా రైతులు అడిగిన పలు చీడ,పీడ సమస్యలకు నివారణ చర్యలను సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ నామినీ సురేష్ కుమార్ ,కె.ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ అచ్యుత రాజు,వ్యవసాయ కళాశాల విస్తరణ అధ్యాపకులు మండవ శ్రీనివాస రావు,గరికపాడు పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త ఎస్ కృష్ణం రాజు, అనిగండ్లపాడు గ్రామ ఎంపిటిసి పొందూరి విజయలక్ష్మి పాల్గొన్నారు. శాస్త్రవేత్తలు భూమి ఆరోగ్యం మెరుగు పరచడానికి మరియు పంటల ఆర్యోగ్యం గురించి మెలుకువలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ నాగేశ్వర రావు పి శ్రీనివాసరావు,పి రాదయ్య,పి రామకృష్ణ,వి వీరభద్ర రావు,టి మురళీ, జనార్ధన్ రావు మరియు పలువురు రైతులు పాల్గొని చీడపీడల నివారణ గురించి మరిన్ని విషయాలను తెలుసుకున్నారు.

### ప్రభుత్వ ఆదేశాల మేరకు హెల్త్ మరియు డిజేబుల్డ్ పెన్షన్‌లను

# వెరిఫికేషన్ చేయాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు జనవరి 04 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో హెల్త్ మరియు డిజేబుల్డ్ పెన్షన్ లను వెరిఫికేషన్ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ హెల్త్ మరియు డిజేబుల్డ్ పెన్షన్ ల వెరిఫికేషన్ అంశంపై సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారికి హెల్త్ మరియు డిజేబుల్డ్ పెన్షన్ లను అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ ప్రక్రియను చేపట్టిందన్నారు..ఈ నెల 6 వ తేదీ నుంచి ఈ ప్రక్రియ మొదలవుతుందన్నారు..జిల్లాలో 413 మంది హెల్త్ మరియు డిజేబుల్డ్ పెన్షన్ లు పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు..జిల్లాలో వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించేందుకు మూడు మెడికల్ టీములను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టీములు 413 పెన్షన్ దారుల ఇంటికి వెళ్లి వెరిఫికేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంపిడిఓ లు,మునిసిపల్ కమిషనర్లు రూట్ మ్యాపులను రూపొందించి, వెరిఫికేషన్ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. టీములతో సమన్వయం చేసుకుని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఈ ప్రక్రియను చేపట్టాలని ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు, జడ్పీ సీ ఈ వో, జిల్లా స్థాయి సమన్వయ కమిటీ మెంబర్ కన్వీనర్ అయిన డి ఆర్ డి ఎ పిడి ని, ఇతర సభ్యులను కలెక్టర్ ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్లో డిఆర్డిఏ పిడి నాగ శివ లీల,జడ్పీ సీ ఈ వో నాసర రెడ్డి, కర్నూలు జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్, డిఎంహెచ్ఓ తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు నంద్యాల

# ఊరంతా పండుగ సంబరం

**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన సందర్భంగా టీ బి రోగులకు పౌష్టికఆహార కిట్లు పంపిణి**

**నంద్యాల టౌన్ జనవరి 04సూర్య న్యూస్ :** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, టీడీపీ లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన సందర్భంగా నంద్యాల




పట్టణం బొమ్మలసత్రం లోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఇంట్లో శనివారం ఘనంగా జన్మదిన వేడుకలను అభిమానులు కేక్ కట్ చేసి, పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో పెద్ద పెద్ద బ్యానర్లు, కటౌట్లు, వాల్ పోస్టర్లు వేసి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి ఇంటి ఆవరణలో టీ బి రోగులకు నంద్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్. వెంకటరమణ, జిల్లా టీ బి, కుష్ఠ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ శారదాబాయ్, డి పి ఎం ఓ డాక్టర్ అంకిరెడ్డి, టీ బి వ్యాధి జిల్లా ఆఫీసర్ డాక్టర్ వినయ్ లు కందిపప్పు, వేరుశెనగ పప్పు, బెల్లం, రాగిపిండి, ఫ్రీడమ్ ఆయిల్ తదితర పౌష్టిక ఆహార కిట్లు టీ బి రోగులకు అందించారు. అనంతరం రోగులకు, నిరుపేదలకు బి ఎస్ ఎన్ ఎల్ ( టెలికామ్ సంస్థ ) సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఆఫీస్ ఇంచార్జి, టీడీపీ నాయకులు నరహరి విశ్వనాథ్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా గౌరవాధ్యక్షులు శశి శేఖర్ శర్మ, బైరెడ్డి శంకరమ్మ, కోడూరు సంజీవరెడ్డి, అజయ్, సూరి, కృష్టారావు, భగీరథరెడ్డి, పోలిరెడ్డి, పుల్లయ్య, డి.నాగేశ్వరరెడ్డి, గోపాల్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, పి శ్రీనివాసులు, శ్రీ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**తలసేమియా చిన్నారులకు, గర్భిణీ మహిళలకు రక్తదానం..** ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభిమానులు దినేష్ రెడ్డి, మనోజ్ రాయల్ ల ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ప్రభుత్వం ఆసుపత్రి ఆవరణలోని బ్లెడ్ బ్యాంకు వద్ద తలసేమియా చిన్నారులకు, గర్భిణీ మహిళలకు రక్తదానం, స్నేహ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, అయ్యప్ప దీక్ష స్వాములకు బిక్ష ఏర్పాటు చేసి, సంఘమిత్ర బాలుర ఆవాస కేంద్రంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, దుప్పట్లు దినేష్ రెడ్డి, మనోజ్ లు పంపిణి చేశారు.అలాగే టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, అజయ్ ల ఆధ్వర్యంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన కేక్ కట్ చేసి రోగులకు పండ్లు, బ్రెడ్లు అందించి, రోగులకు, వారి బంధువులకు అన్నదానం చేశారు. అదేవిధంగా పాణ్యం మండలం మద్దూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం టీడీపీ నాయకులు గణపం పుల్లారెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు ను పురస్కరించుకొని కేక్ కట్ చేసి, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిల్లు అందించి, మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్ చాట్ల విజయ, చాట్ల జయగోపాల్, జయ నితున్ రెడ్డి, బి ఎస్ ఎన్ ఎల్ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, కొనిదేడు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

### కదిరి ఎమ్మెల్యే కందికుంట ఘనంగా సన్మానించిన...

# నేసే కుల పెద్దలు,చేనేత నేతన్నలు నేసే కులస్తులు

**శ్రీ సత్యసాయి బ్యూరో డిసెంబర్ 05 సూర్య న్యూస్** జిల్లాలోని ధర్మవరం మండల కేంద్రంలోని శివానగర్ లో వెలసిన




శివాలయం వద్ద గల కాలి బయలు ఆవరణంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వ్యాప్తంగా ఉన్నటువంటి చేనేత నేస్తే కుల స్తులు, కుల సంఘాల పెద్దలు,నేసే కులస్తులు,నేతన్నలు, హాలో చేనేత చలో ధర్మవరం అనే కార్యక్రమానికి పిలుపు నిచ్చిన సంగతి తెలిసిందే, రాష్ట్రంలోనే చేనేత నేసే కులస్తుడు ఐనటువంటి ఆపదలో ఉన్న వారిని హక్కును చేర్చుకునే మనసున్న మారాజు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశం పార్టీ కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ను గౌరవంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుండి చేనేత నేసే కులస్తులు,నేతన్నలు, చేనేత కార్మికులు, సుమారు 16 వేలకు పైచిలుకు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం చేనేత నేసే కుల సంఘం నాయకులు, సోమందేపల్లి మాస్టర్ వీవర్ డీ.సీ ఈశ్వరయ్య, సి.సి హరి, కదిరి, ముద్దిరెడ్డిపల్లి, రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల నుండి, భారీ సంఖ్యలో పాల్గొని అదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాదను ఆత్మీయ పలకరింపులతో వేదిక పులకరించింది,సభా ప్రాంగణం జై చేనేత,జై కందికుంట ప్రసాద్ అన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ సభా

ప్రాంగణం మారు మ్రోగింది. రాబోయే రోజులలో చేనేత నేసే కులస్తులందరూ ఏకతాటిపైకి వచ్చి రాజకీయాలలో ముందు



కు వెళ్లాలని,చేనేత, ప్రసిద్ధి చెందిన ఒక కుటీర పరిశ్రమ. పద్మశాలీ, దేవాంగ, తొగట, తొగటవీర క్షత్రియ, పట్టుశాలి,




జాండ్ర, స్వకులసాలి, నేతకాని, కైకాల, కుర్ని, కర్ణ భక్తులు, కరి కాల భక్తులు, భవసార క్షత్రియ, నీలి, నీలకంఠ, నెస్సి, కురి మిచెట్టి, ముదలియార్, కత్రి, సెంగుందం ల కుల వృత్తి. ఈ పరిశ్రమకు స్నుసంధానంగా మరికొన్ని చేతి పనులు వృత్తులు ఉన్నాయి. పడుగు (వార్పు), పేక (ఫిల్లింగ్ థ్రెడ్)లు ఒకదా నితో ఒకటి అనుసంధానించబడే విధానాన్ని నేత అంటారు.

నిలువు వరుస దారాలను కలిపి పడుగు అని, అడ్డ వరుస దారాలను కలిపి 'పేక' అని పిలుస్తారు. అందులో చేతితో మ



గ్గంపై నేతనేసే విధానాన్ని చేనేత అంటారు.నేసిన ఉత్పత్తులు సాదా నేత, శాటిన్ నేత, లేదా ట్విల్ నేత అనే మూడు ప్రాథ



మిక దశల్లో ఒకదానితో సృష్టించబడతాయి. ఇలా ఎన్నో కులాలు అన్నిటినీ కలిపి చేనేత నేసే కులాలు అని అంటాము, అలాంటి నేసే చేనేత కులంలో పుట్టిన వారందరూ కలిసికట్టుగా ముందుకు నడవండి నేను మీ అందరికీ అండగా ఉంటానని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ చేనేత నేసే కులస్తులకు పిలుపునిచ్చారు.

### పేద విద్యార్థులకు దుప్పట్లు మరియు

# గిఫ్ట్ పాకెట్స్ పంపిణి

**చర్ల జనవరి 04 సూర్య న్యూస్:** మండల పరిదిలోని సింగ సముద్రం గ్రామం లో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆద్వర్యంలో 135 మంది నిరు పేద విద్యార్థిని



విద్యార్థులకు,దుప్పట్లు, జంతికలు, పేస్ట్ లు, బ్రష్ లు, సబ్బులు, పెన్నులు, పౌడర్, ఆటబొమ్మలు, తినుబండారాలు, గిఫ్ట్ ప్యాకెట్స్ లను చర్ల ఎస్ ఐ నర్సిరెడ్డి, సింగ సముద్రం ప్రధానోపాధ్యాయులు జి వి కృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ నర్సిరెడ్డి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, పూజారి లక్ష్మీ నారాయణ మురళీ కృష్ణ రెడ్డి , సతిష్ సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్, జీ యస్ యస్ చైల్డ్ కేర్ సెంటర్ సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు

**చిలమత్తూరు డిసెంబర్04సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకొని జూనియర్ కళాశాల విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు, ప్రతీ ఒక్కరి ఆకలి



తీర్చాలనే ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు శనివారం నుండి జూనియర్ కళాశాలల్లో రాష్ట్ర వ్యాప్తంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా చిలమత్తూరులో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ పథకాన్ని కూటమి నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కీ , కూటమి నాయకులు మరియు అధ్యాపకులు, విద్యార్థులు ఈ పథకాన్ని అమలు చేసినందుకు హర్షిస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ చిలమత్తూరు మండల కన్వినర్ రంగారెడ్డి, జనసేన పార్టీ మండల కన్వినర్ చిన్నా ప్రవీణ్, టీడీపీ సీనియర్ నాయకులు దేమకేతేపల్లి అంజినప్ప, కొడికొండ బాలాజీ, అశ్వర్థప్ప, కోడూరు సోము, జనసేన పార్టీ మండల నాయకుడు ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ మూర్తి, బి కిరణ్ కుమార్, జగదీష్, మనోహర్, మోహన్, శంకరప్ప, మరియు టీడీపీ యువ నాయకులు తెలుగు యువత అధ్యక్షులు మల్లికార్జున, నాగేంద్ర, విశ్వనాథరెడ్డి, నరేంద్ర, రాజేష్ రెడ్డి, శీనా, తదితరులు పాల్గొన్నారు.

### అనతి కాలంలోనే మంచి కథనాలతో రాణిస్తున్న...

# సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక

**ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి , వైసీపీ మండల కన్వీనర్ జూటూరు మారయ్య**

**సూర్య వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక నూతన క్యాలెండర్, డైరీ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే**







**ఏపీ స్టేట్ బ్యూరో జనవరి 04 సూర్య న్యూస్ :**

అనతి కాలంలోనే ప్రజలను అధికారులను ఆకట్టుకునే కథనాలను ప్రచురిస్తూ ప్రజాదారణ పొందుతున్న సూర్య వెలుగు జాతీయ దినపత్రిక అని ఎమ్మెల్యే విరుపాక్షి, వైసిపి మండల్ కన్వీనర్ జూటూరు మారయ్య, తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ అన్నారు. శనివారం చిప్పగిరి మండలంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు కార్యాలయం నందు ఎమ్మెల్యే విరుపాక్షి, వైసీపీ మండల కన్వీనర్ జూటూరు



మారయ్య చేతులమీదుగా సూర్య వెలుగు తెలుగు జాతీయ దినపత్రిక నూతన క్యాలెండర్ ను, డైరీ ని ఆవిష్కరించారు. అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఇజాద్ అహ్మద్ చేతుల మీదుగా, ఎంఆర్సి కార్యాలయంలో ఎంఈఓ లు సావిత్రమ్మ, శ్రీనివాస్ రెడ్డి లు ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ప్రజలకు అధికారులకు వారధిగా ఉంటూ మంచి కథనాలను అందిస్తూ, ప్రజా సేవ కోసం సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక కృషి చేసి దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## జలదంకి మండల సర్వసభ్య సమావేశంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల

**మౌలిక వసతులే ధ్యేయంగా పనిచేయాలని అధికారులను ఆదేశించిన కాకర్ల**

**ప్రజలే దేవుళ్ళు వాళ్లకి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు కాకర్ల సూచన**

**జలదంకి జనవరి 04 సూర్య న్యూస్ :** జలదంకి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు నిర్వహించిన జలదంకి మండల సర్వసభ్య సమావేశం లో



ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని అన్ని శాఖల అధికారుల సమస్య లను, వారు చేపట్టిన పనులను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ప్రజల యొక్క అవసరాలను తెలుసుకొని, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన ప్రజల సమస్యలను సత్వరంగా చర్యలు తీసుకుని పరిష్కరించాలని ప్రజలే దేవుళ్ళు అనే విధంగా వారికి తగు ప్రాధాన్యత ఇచ్చి గౌరవించాలని అధికారులకు సూచించారు. మండల స్థాయిలో గల డ్రైనేజీ, పారిశుద్ధ్య , త్రాగునీరు సమస్యలను ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరించడం జరుగుతుందని, ఇది ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, తెలుగుదేశం, జనసేన బిజెపి ,కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకమును

# ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఉజ్వల భవిష్యత్తు కోసం ఆరోగ్యకరమైన భోజనం అందిస్తున్న ప్రభుత్వం**

**కొండాపురం జనవరి 04 సూర్య న్యూస్** కొండాపురం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకమును ఉదయగిరి




శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రారంభించారు. ముందుగా ఈ మధ్యాహ్న భోజన పథకమునకు కావలసిన స్టీల్ ప్లేట్లు గ్లాసులను టెలికాం అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ తాటికొండ అనూష అందించడంతో ఎమ్మెల్యే ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు రుచికరమైన భోజనమును ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వడ్డించి, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే కూడా మధ్యాహ్న భోజనమును తిన్నారు. తదనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కని నాటి, ప్రతి ఒక్క విద్యార్థి ఒక్కొక్క మొక్కను నాటి పర్యావరణ సంరక్షణ కొరకు తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక్కాన్ని

# ప్రారంభించిన కొండబాబు

**కాకినాడ బ్యూరో జనవరి 04 సూర్య న్యూస్** దాన గుణం, సేవ నిరతి గల డొక్కా సీతమ్మ అనేక మందికి అన్నం పెట్టి ఆకలి తీర్చిన అన్నపూర్ణా అని దేశ రాష్ట్ర భవిష్యత్తుకు పునాది





తరగతి గదిలోనే ఏర్పడుతుందని నేడు ఆమె పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం చాలా సంతోషకరమని కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథక కార్యక్రమాన్ని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు శనివారం పి.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల, పి.ఆర్. ఒకేషనల్ కళాశాల మరియు ఎస్.డి ఉమెన్స్ జూనియర్ కళాశాల నందు ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు భోజనం వడ్డించి అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం భ్రష్టు పట్టించిన విద్యా వ్యవస్థను నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సమూలంగా ప్రక్షాళన చేయడం జరుగుతుందని విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా కాకుండా సరస్వతీ నిలయాలుగా తీర్చిదిద్దడం జరుగుతుందని 2014 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి 2019 వరకు కొనసాగిస్తే ఆ తదుపరి వైసిపి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేసి విద్య వ్యవస్థను భ్రష్టు పట్టించిందని నేడు కూటమి ప్రభుత్వం జూనియర్ కళాశాలల నందు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం జరిగిందని కాకినాడ జిల్లాలో 17 కళాశాలలో సుమారు 10 వేల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని దాన గుణం సేవ నిరతి గల డొక్కా సీతమ్మ అనేక మంది అన్నం పెట్టి ఆకలి తీర్చిన అన్నపూర్ణాని ఆమె పేరును ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించడం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆచరణలో తీసుకురావడం జరిగిందని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్ ఎం. తిరుపతి రెడ్డి, జ్యోతుల రాంబాబు, సిహెచ్ నారాయణమూర్తి రాజు, ఆధ్యాపక సిబ్బంది మరియు నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, బొబ్బిలి గోవిందు, తాజుద్దీన్, చింతలపూడి రవి, గోపిశెట్టి బోరయ్య, మనోహర్ గుప్తా, రెడ్డనం సత్తిబాబు, కళాశాల ఆధ్యాత్మిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా ప్రభుత్వ జూనియర్ కళాశాల

# విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభం

**రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,149 మంది విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' అమలు**

**విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం అమలుకు ఈ ఏడాది రూ.28 కోట్లు, వచ్చే విద్యాసంవత్సరంలో రూ.86 కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం**

**దేశం, రాష్ట్రం గర్వించే విధంగా విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కన్బరచాలి : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

**కర్నూలు జనవరి 04 సూర్య న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,149 మంది విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన



పథకం' అమలు చేస్తూ ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టికాహారం అందచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక బి.క్యాంపు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటర్మీడియట్ విద్యార్థులకు 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం' కార్యక్రమంలో తాను భాగస్వామి అవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10 వ తరగతి వరకు అమలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ పథకం అమలు అవుతోందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల రూపాయలను, వచ్చే ఆర్థిక విద్యా సంవత్సరం నుండి 86 కోట్ల రూపాయలను ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం ఖర్చు చేయనుందన్నారు..ప్రభుత్వ కళాశాలల్లో చదువుకునే 1,63,750 మంది విద్యార్థినీ, విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యా శాఖా మంత్రి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని సీఎస్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా మేధో శక్తి, శారీరక బలంతో పాటు మానసిక వికాసం కలిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు.. కర్నూలు జిల్లాలో ఉన్న 23 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న 8678 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతున్నార న్నారు. రాష్ట్రంలో 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు గాను 398 జూనియర్ కళాశాలలు మధ్యాహ్న భోజనం అమలవుతున్న ప్రభుత్వ పాఠశాలలతో అనుసంధానమై ఉన్నందున ఎలాంటి ఇబ్బంది లేకుండా అక్కడే నాణ్యత కలిగిన భోజనాన్ని తయారు చేసి సరైన సమయానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు పంపిస్తారన్నారు..మిగిలిన 77 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా



మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ కూడా ప్రతిరోజు



ఒకటే రకమైన మెనూ కాకుండా, రోజు కొక విధంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు..సోమవారం నాడు కూరగాయల పలావ్, కోడిగుడ్డుకూర, వేరుశనగ బెల్లం చిక్కి, మంగళవారం నాడు పులిహోర, దొండకాయ పచ్చడి, ఉడికించిన కోడిగుడ్డు, రాగిజావ, బుధవారం నాడు కూరగాయల అన్నం, ఆలూకుర్మా, ఉడికించిన కోడిగుడ్డు, వేరుశనగ బెల్లం చిక్కి , గురువారం నాడు సాంబార్ బాత్/లెమన్ రైస్, టమోట పచ్చడి, ఉడికించన కోడిగుడ్డు, శుక్రవారం నాడు అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడిగుడ్డు, వేరుశనగ బెల్లం చిక్కి, శనివారం నాడు ఆకుకూర అన్నం, పప్పుచారు, రాగిజావ, స్వీట్ పొంగల్ ఈ విధంగా ప్రోటీన్, ఫైబర్,కార్బోహైడ్రేట్ లతో సమతుల ఆహారం ఉండే విధంగా మెనూ ఉందని సీఎస్ వివరించారు. రాష్ట్రం, దేశం గర్వించదగ్గ మంచి పౌరులుగా, మంచి మేధావులుగా, అన్ని రంగాల్లో కూడా విశేష ప్రతిభను చూపించి ఈ కళాశాలకు మంచి పేరు తీసుకొని రావాలని సీ ఎస్ విద్యార్థులను ఆశీర్వదించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కర్నూలు జిల్లాకు విచ్చేసి ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు అమలు చేస్తున్న "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం" లో పాల్గొనడం చాలా గర్వకారణమన్నారు. కార్యక్రమానికి రావాలని ఆహ్వానించగానే సీఎస్.గారు పిల్లలందరినీ కలవాలనే ఉద్దేశంతో కళాశాలకు రావడం జరిగిందన్నారు. జిల్లాలోనే అత్యధిక విద్యార్థిని, విద్యార్థులు ఈ కళాశాలలో ఉన్నారని కలెక్టర్ సీ ఎస్ కు తెలిపారు.. మధ్యాహ్న భోజన పథకం ఇప్పటి వరకు పాఠశాలలలో మాత్రమే ఉండేదన్నారు.. కానీ



ఈ రోజు నుండి రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలలలో ఈ పథకం అమలు అయ్యేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కలెక్టర్ తెలిపారు..జిల్లాలో ఈ పథకం సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

**విద్యార్థులతో సహపంక్తి భోజనం:-** మధ్యాహ్న భోజన పథకం' కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు.. సీ ఎస్ తో పాటు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి విద్యార్థిని , విద్యార్థులతో కలిసి స్వీట్ పొంగల్, అన్నం, పప్పుచారు తో కూడిన భోజనాన్ని స్వీకరించారు. సీ ఎస్ భోజనం చేసిన అనంతరం అక్కడే ఉన్న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎమ్ పిసి చదువుతున్న విద్యార్థిని అఖిల తో, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం సిఈసి చదువుతున్న నైసిల ఎదురుగా కూర్చుని వారితో సంభాషించారు.. భోజనం ఎలా ఉంది? రుచికరంగా ఉందా? ఎలా చదువుతున్నారు? భవిష్యత్తు లో ఏమి అవ్వాలనుకుంటున్నారు.. లక్ష్యాలు ఏంటి? ఉపాధ్యాయులు ఏ విధంగా పాఠాలను బోధిస్తున్నారు? కళాశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. మీ తల్లిదండ్రులు చాలా కష్టపడి చదివిస్తున్నారని, తల్లితండ్రుల పేరు నిలబెట్టే విధంగా, బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కేవలం లక్ష్యాలు మాత్రమే పెట్టుకోకుండా వాటిని సాధించేందుకు కష్టపడి చదవాలని ఈ సందర్భంగా సీ ఎస్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, డిఎస్పీ మహబూబ్ బాషా, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు, కర్నూలు అర్బన్ తహశీల్దార్ వెంకటలక్ష్మి, డివిఈఓ వై.పరమేశ్వర రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సరళ దేవి, ఒకేషనల్ కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ నాగస్వామి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అలిపిరి పాదాల మండపంలోని శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న

# టీటీడీ చైర్మన్ బీ ఆర్ నాయుడు

**వెండి పాదుకలు, వెండి కిరిటం, వరద హస్తంను విరాళంగా అందించిన దాత**

**తిరుపతి జనవరి 04 సూర్య న్యూస్** అలిపిరి పాదాల మండపంలోని శ్రీవేంకటేశ్వర స్వామివారిని టీటీడీ చైర్మన్ బీ ఆర్ నాయుడు శనివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు



చేసారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేబుల్ టివి ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించినసుమారు రూ. 5 లక్షల విలువైన వెండి పాదుకలు, వెండి కిరిటం, వరద హస్తం, కఠి హస్తం మరికొన్ని అభరణాలను చైర్మన్ చేతుల మీదుగా టిటిడి కి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో ఎం.గౌతమి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ కోసం... మార్కింగ్ పనులు ప్రారంభం

**మహబూబాబాద్ జనవరి04 సూర్య న్యూస్:** ముత్యాలమ్మగూడెం నుంచి బయ్యారం మెయిన్ రోడ్డు వరకు రహదారి విస్తరణ పనులు చేపడుతున్న సందర్భంగా రోడ్డు విస్తరణకు ఆర్ అండ్ బి డిఇ ,ఏఇ తమ సిబ్బందితో కలిసి రోడ్డు విస్తరణ కు అడ్డంకులు ఎక్కడ ఉన్నాయో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రోడ్డు ,ఎస్ సి కాలనీ మీదుగా గాంధీ సెంటర్ , యూనియన్ బ్యాంక్ మీదుగా కొలతలతో మార్కింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులు మాట్లాడుతూ,రోడ్డు పనులలో భాగంగా





ప్రస్తుతం ఉన్న 12 అడుగుల మేర ఉన్న రోడ్డును 40 అడుగులకు విస్తరించనున్నట్లు, ప్రధాన కూడలి సెంటర్ లో రోడ్డు 50 అడుగుల వరకు రోడ్డు విస్తరణ చేయనున్నట్లు డిఇ శ్యామ్ తెలిపారు. ఈ విస్తరణ కార్యక్రమంలో ఏఈ అనిల్,కలిసి సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,తమ్మిశెట్టి వెంకటపతి,విరబోయిన సంపత్, పగడాల శ్రీనివాస్, సూరం సుధాకర్ రెడ్డి,మండ నాగరాజు,చెరుకుపల్లి నర్సయ్య,గుంజ వీరస్వామి,బరిగేలా ఉపేందర్,ఇతర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని...

# ప్రారంభించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**దేవనకొండ (రూరల్) జనవరి 05 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభించడానికి కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు మరియు జనసేన ఆలూరు ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప శనివారం ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది ఈ మేరకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అలాగే ఈ పథకాన్ని ముందుకు తీసుకువెళ్తూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ క్రమంలో ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొని 200 మంది విద్యార్థులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమానికి జనసేన ఆలూరు ఇంచార్జి తెర్నేకల్లు వెంకప్ప తహసీల్దార్ లోకేశ్వరరావు, దేవనకొండ



సీఐ వంశీనాథ్, మరియు కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల శర్మ మరియు వృక్షశాస్త్రం అధ్యాపకుడు బ్రహ్మేశ్వరులు మరియు ఇతర అధ్యాపకులు మండలంలో ని వివిధ గ్రామల



ప్రజలు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 05 జనవరి, 2025

### ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో

# మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం

**పల్నాడు జనవరి 04సూర్య న్యూస్** ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను, అందుబాటులో ఉన్న అవకాశాలను సోపానాలుగా చేసుకొని ఉన్నత స్థానానికి చేరాలని విద్యార్థులకు జిల్లా



కలెక్టర్ పి అరుణ్ బాబు పిలుపు నిచ్చారు. సత్తెనపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలల్లో చదివే ఇంటర్ విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం వల్ల ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. ఈ పథకాన్ని విద్యార్థులంతా పూర్తిగా వినియోగించుకొని చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా, చెడు వ్యసనాలకు లోను కాకుండా మంచి నడవడికను అలవర్చుకోవాలని కోరారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను అరికట్టడానికి జిల్లా యంత్రాం.

### శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను

# ఆవిష్కరించిన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట జనవరి 04సూర్య న్యూస్** శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి నూతన



సంవత్సర క్యాలెండర్ ను శాసన సభ్యులు మాజీ మంత్రివర్యులు పత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఆయన మాట్లాడుతూ నీ నూతన సంవత్స రంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారి అనుగ్రహం ఉన్న ప్రజలందరూ అష్టైశ్వర్య భోగభాగ్యాలతో కొలతలు గాలని కోరారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త రాజా రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ట్రస్ట్ ప్రెసిడెంట్ పూసపాటి బాలాజీ పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తూరు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

### డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రాష్ట్రంలోని

# అన్ని జూనియర్ కాలేజీల్లో ప్రారంభం

## 475 కాలేజీల్లో 1.48 లక్షల విద్యార్థులకు అమలు

**కంచికచర్ల జూనియర్ ఇంటర్మీడియట్ కళాశాలలో పథకాన్ని**

**ప్రారంభించిన ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 04 సూర్య న్యూస్** డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రాష్ట్రంలోని అన్ని జూనియర్ కాలేజీల్లో శనివారం నుంచి ప్రారంభమైంది. ఎన్టీఆర్ జిల్లా




నందిగామ నియోజకవర్గం కంచికచర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలల్లో చదువే విద్యార్థుల భవిష్యత్తు చాలా ముఖ్యం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే 1.48 లక్షలమంది ఈ పథకం వల్ల నేరుగా లబ్ధి పొందనున్నారన్నారు. ఈ పథకంలో భాగంగా 398 కాలేజీలను సమీపంలోని పాఠశాలలకు అనుసంధానం చేశారని తెలిపారు. ఆ పాఠశాలల్లో భోజనం తయారుచేసి కాలేజీలకు పంపుతారు. మిగిలిన 77 కాలేజీలను సెంట్రలైజ్డ్ కిచెన్‌లకు అనుసంధానించారన్నారు. ఇందుకోసం ప్రభుత్వం ప్రస్తుత విద్యా సంవత్సరంలో మిగిలిన కాలానికి రూ.27.39కోట్లు ఖర్చు చేయనుందన్నారు.గత టీడీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజన పథకం అమల్లో ఉందని, వైసీపీ ప్రభుత్వం దానిని రద్దుచేయడంతో ఆ నిర్ణయం పేద విద్యార్థులపై ప్రభావం చూపిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి లోకేష్ చొరవతో మధ్యాహ్న భోజన పథకం లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, ఇంటర్ విద్యలో సంస్కరణలు ప్రారంభించారన్నారు.విద్యార్థుల సంఖ్యను పెంచడం లక్ష్యంగా విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేసిందన్నారు. దీంతో ఈ పథకాన్ని తిరిగి అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. అలాగే వచ్చే ఏడాది నుంచి ఇంటర్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

### ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి సమావేశంలో

# ఎంపీపీ దాసరి సునీత

**బుక్కరాయసముద్రం జనవరి 04 సూర్య న్యూస్:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి సమావేశం చైర్మన్ సునీత





ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగిం ది ఈ కార్యక్రమా నికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దాసరి సునీత , వైద్యాధికారి స్వాతి లక్ష్మి మండల డె వలప్మెంట్ ఆఫీసర్ సాల్మన్ కమిటీ నెంబర్ మన్నేరి కొండమ్మ , పస లూరు సర్పంచ్ కల్పన ఆయుష్ డాక్టర్ రాజశేఖర్ మరియు కమిటీ మెంబర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఇదివరకే ఆసుపత్రికి సంబంధించిన కమిటీ హాల్ నిర్మాణానికి మరియు ఇతర సదుపాయాల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోవడం జరిగింది దానికి సంబంధించిన వివరాలు తెలియజేశారు అంతేకాకుండా ఇంకా ఏమైనా రోగులకు కావలసిన సదుపాయాలు అందించడంలో ఎక్కడ సురక్ష చూపకుండా ముందు ఉండే అన్ని చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా గర్భవతి అయిన డాక్టర్ స్వాతి కి ఎంపీపీ సునీత సభ్యుల మన్నేరుకొండమ్మ సర్పంచ్ కల్పన శ్రీమంతం చేయడం జరిగింది.

### కిర్లంపూడి జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన

# జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

**కాకినాడ/కిర్లంపూడి బ్యూరో జనవరి 04సూర్య న్యూస్** కిర్లంపూడి జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూగత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం భ్రష్టుపట్టించిన విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తామన్నారు. విద్యాలయాలను రాజకీయాలకు అతీతంగా సరస్వతీ నిలయాలుగా తీర్చిదిద్దుతామన్నారు. అందులో భాగంగానే గత ప్రభుత్వం అప్పటి సీఎం పేరుతో పెట్టిన పథకాల పేర్లకు స్వస్తి పలుకుతున్నామన్నారు. దాన గుణం సేవ నిరతి గల డొక్కా సీతమ్మ అనేకమంది అన్నం పెట్టి ఆకలి తీర్చిన అన్నపూర్ణాని ఆమె పేరును ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించడం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆచరణలో తీసుకు






రావడం జరిగిందని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, చదరం చంటి బాబు, సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, తూము కుమార్, కుర్ల చిన్నబాబు, కాళ్ల వెంకటేష్, అడబాల వెంకటేశ్వరరావు, నీలం శ్రీను, అనుకుల శ్రీకాంత్, దేవరపల్లి మూర్తి, మాజీ ఎంపీపీ కంచమర్తి రాఘవ, తదితరులు పాల్గొన్నారు.


### ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పదవిని హొళగుంద మండల


# ముస్లిం మైనార్టీ యువతకు కేటాయించాలి

**- సిబిన్ ఆర్మీ మండల అధ్యక్షుడు ముల్లా మోయిన్**

**హొళగుంద జనవరి 04 సూర్య న్యూస్:** ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పదవిని హొళగుంద మండల ముస్లిం మైనార్టీ యువతకు కేటాయించాలని ముస్లిం మైనార్టీ







నాయకులు, ముస్లిం మైనారిటీ యువకులు, సిబియన్ ఆర్మీ మండల అధ్యక్షుడు ముల్లా మోయిన్ డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ఆహర్నిశలు కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో, పార్టీ అనుబంధ సోషల్ మీడియాలో చురుగ్గా పాల్గొంటూ తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ముస్లిం మైనార్టీ యువత అహర్నిశలు కృషి చేస్తూ ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రోడ్ల సమస్యపై, ఇసుక సమస్యలపై, ఇతరత్రా ప్రజా సమస్యలపై తమ గళం వినిపిస్తూ ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఎన్ని కష్టాలు, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పార్టీ కోసం ముస్లిం మైనార్టీ యువత నిలబడ్డారని అన్నారు. ముస్లిం మైనార్టీలు పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పదవిని ముస్లిం మైనార్టీలకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, కర్నూలు జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వీరభద్రగౌడ్ లను కోరుతున్నామని తమ అభ్యర్థిత్వాన్ని పెద్దలు పరిశీలించాలని వారు కోరారు.

### ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదివి...

# ఉన్నత స్థాయికి చేరుకోవాలి

**డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి**

**పులివెందుల జనవరి 04 సూర్య న్యూస్:** పులివెందుల పట్టణం లోని వైయస్ వీఆర్ఎస్ గవర్నమెంట్ జూనియర్ గర్ల్స్ కళాశాలలో శనివారం ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని విద్యలో రాణిస్తూ డిస్టింక్షన్ లో పాస్ అవ్వాలని సూచించారు. 2019 కంటే ముందు



రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజన పథకాలు ఉండేవని జగన్ మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాత పిల్లల కడుపు కొట్టే విధంగా ఆ పథకాన్ని రద్దు చేశాడని అన్నారు. అనేకమంది పిల్లలు మధ్యాహ్న భోజన పథకం లేక ఇబ్బంది పడుతున్నారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జూనియర్ కళాశాల ను పరిశీలించి ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని జనవరి 4వ తారీఖున ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఎంఈఓ రామానాయుడు, మండల ప్రత్యేక అధికారి ఐసిడిఎస్ కడప జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాముడు విద్యార్థులకు పలు సూచనలు సలహాలను అందించారు.

### టోల్‌గేట్ సమస్యను...

# త్వరలో పరిష్కరిస్తాం

**కొవ్వూరు జనవరి 04 సూర్య న్యూస్ :** ఉచిత ఇసుకను తరలిస్తున్న లారీలకు టోల్‌గేట్ వద్ద అదనపు నగదు వసూళ్లు చేయడంతో కొవ్వూరు గామన్ బ్రిడ్జి వద్ద లారీ ఓనర్స్




అసోసియేషన్ సభ్యులు ఆందోళన చేపట్టారు ఈ సమాచారం అందుకున్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు శనివారం అక్కడికి వెళ్లి అసోసియేషన్ సభ్యులతో మాట్లాడి లారీలకు అదనపు రుసుము లేకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని నచ్చజెప్పారు దీంతో ఆందోళన సద్దుమణిగింది.

### వాసవి సేవాసమితిలో పదవుల...

# నియామక పత్రాలు అందజేత

**జగ్గయ్యపేట జనవరి 04 సూర్య న్యూస్ :** శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షునిగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి యన్నాకుల రాంబాబు నియమించారు.జాతీయ వాసవి



సేవా సమితి అధ్యక్షుడు పి సురేష్ శెట్టి ఈ నియామక పత్రాన్ని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చేతుల మీదగా శనివారం అందజేశారు.సేవా సమితి జిల్లా గౌరవ అధ్యక్షులుగా ప్రముఖ వ్యాపారి పేరూరి నరసింహా రావును, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా చౌట రమేష్ నియామక పత్రాలను కూడా తాతయ్య అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ శెట్టి మాట్లాడుతూ ఆర్యవైశ్య మధ్య సంబంధాలు, సేవా భావాన్ని పెంపొందించేందుకు ఈ సేవా సమితిని 9 సంవత్సరాలుగా నిర్వహిస్తునట్లు తెలిపారు.సేవా సమితి సభ్యులకు అనేక సంక్షేమ పథకాలను అందించ నున్నట్లు తెలిపారు. వాసవి సేవాస మితి ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సురేష్ శెట్టిని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అభినందించా రు. కార్యక్రమంలో వాసవి సేవా సమితి రాష్ట్ర నాయ కులు కాకరపర్తి సోమేశ్వర రావు, రాయపూడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని చిన్నహేట శేషగిరికే కేటాయించాలి

**హెులగుంద మండల జనసేన కో కన్వీనర్ వరాల వీరేష్ డిమాండ్**

**హొళగుంద జనవరి 04 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలోని మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని హెులగుంద మండల తెదేపా సీనియర్ నాయకుడు, మాజీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి చిన్నహేట శేషగిరి కే కేటాయించాలని హెులగుంద మండల జనసేన కో కన్వీనర్ వరాల వీరేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని అధిష్ఠానం ఎస్సీ రిజర్వ్ డ్ చేయటం ఎంతో హర్షించదగ్గ విషయమని అయితే ఈ పదవికి సరైన వ్యక్తి ఐన చిన్నహేట శేషగిరికి పదివిని ఇవ్వటం శ్రేయస్కరంగా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా నియోజకవర్గంలో మూడు పదుల కాలం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి తమవంతుగా అహర్నిశలు పాటుపడుతున్న దళిత నాయకుడు చిన్నహ్యాట శేషగిరి అని, నియోజకవర్గంలో ఎస్సీ సామాజిక వర్గంలో మెజారిటీ ఉన్న వ్యక్తిగా కూడా ఆయన ఉన్నారని ఇంతవరకు ఎలాంటి లాభాపేక్ష లేకుండా పార్టీ సమిష్టి సాధికారతకై రాజీలేని సేవలను అందిస్తూ పార్టీ విజయమే తమ లక్ష్యంగా పార్టీకి వెన్నుదన్నుల పనిచేయటం మూలానే ఆయనకు





గతంలో మంత్రాలయం బనగానపల్లె లాంటి నియోజక వర్గాలలో టిడిపి తరఫున ఎన్నికల సమన్వయకర్తగా వ్యవహరించిన అనుభవం కూడా ఉందని అందుకే ఆయన నియామకం ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా జరిగితే మరిన్ని సేవలతోపాటు మార్కెట్కు సరైన గుర్తింపు కూడా ఉంటుందని అలాగే దళిత సామాజిక వర్గంలో తమకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉందని అలాంటి వ్యక్తికి పార్టీ అధిష్టానం ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని కట్టబెడితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయటంతో పాటు రైతుల శ్రేయస్సు కొరకు ఓ మంచి విద్యావంతుడిగా తమ వంతు సేవలు చేయటం పూనుకుంటారని అందుకే కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ఆయన పార్టీకి చేసిన సేవలకు గుర్తింపునిస్తూ ఆయనకు మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని కట్టబెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది కేవలం దళితుల మరియు ప్రజా సంఘాల అభ్యర్థిత్వం మాత్రమే కాదని కూటమి లో ఉన్న పలువురి నేతల అభీష్టం మరియు హొళగుంద మండలానికి సముచిత న్యాయం కూడా ఇందులో సమకూరి ఉందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ విషయమై తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని వారు సూచించారు.

## అశోక్ వర్ధన్ కు అండగా మహసేన రాజేష్ టీమ్
# 80,000 సహాయం

**కొత్తపేట జనవరి 04సూర్య న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం బిళ్ళకూరులో కొత్తపేట మహసేన ఇన్చార్జి అశోక్ వర్ధన్ ఇటీవల బ్రెయిన్ సర్జరీ



జరిగిన ఇంటి దగ్గర చికిత్స పొందుతున్న అశోక్ ను ఈరోజు మహసేన సభ్యులు పరామర్శించి 80,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహసేనా అధ్యక్షులు సరిపెళ్ళ రాజేష్ అదేశాలు మేరకు మహసేన సభ్యులం అశోక్ ఇంటి కి వచ్చి రాజేష్ మహసేనా ఇచ్చిన అమౌంట్ ను అశోక్ కు అందించడం జరిగిందన్నారు.అశోక్ అన్నయ్య నాని బాబు మాట్లాడుతూ మా ఆర్థిక స్తోమత తెలుసుకుని హాస్పిటల్ లో ఉన్నపుడు రాజేష్ అన్నయ్య ఎంతో ఆర్థికంగా సహాయపడ్డారు మళ్ళీ ఇప్పుడు ఇలా 80 వెలరూపాయలు ఇంటికి పంపించారు. ఆయన చేస్తున్న మేలు జీవితంలో ఎన్నడూ మరువలేను మా కుటుంబం ఎప్పుడు రాజేష్ మహసేన కు రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహసేన అంతర్జాతీయ కార్యదర్శి రంజిత్,ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఇంచార్జ్ రవీంద్ర (పండు),కువైట్ మహసేన సెక్రటరీ గెడ్డం సునీల్,అమలాపురం మహసేన వర్కింగ్ ప్రెసిడెంట్ నగేష్ గారు,అంబేద్కర్ కోనసీమ జిల్లా మహసేన ముఖ్యసభ్యులు తాడి సందీప్,తాడి అభి,గుమ్మడి రమేష్(ఎస్ సి టైగర్ ) తదితరులు పాల్గొన్నారు

## అంచలంచలుగా ప్రజాధరణ పొందుతున్న
## సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక

**రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు**



**రుద్రవరం జనవరి 04 సూర్య న్యూస్** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ వార్తలను ప్రచురిస్తూ రోజు రోజుకు ప్రజాదరణ పొందుతున్న పత్రిక సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక ఒకటని రుద్రవరం రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు అన్నారు. శనివారం సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక కు చెందిన 2025 నూతన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను వార్తల రూపంలో ప్రభుత్వానికి తెలియజేస్తూ మరింత ఆదరణ సూర్య వెలుగు దినపత్రిక పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శంకరు సుబ్బరాయుడు నరసింహ సీనియర్ పాత్రికేయుడు నాగయ్య, జాను, షాషావలి, ఇమాంస పలువురు పాత్రికేయులు ఉన్నారు.

## పూర్వపు విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమావేశం



**దేవరపల్లి జనవరి04 సూర్య న్యూస్** గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాయల అప్పారావు ఆధ్వ ర్యంలో పూర్వపు విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమావేశం నిర్వహించారు 1971 మరియు 1972 లో 10 తరగతి చదివిన విద్యార్థులు అప్పటి పాత జ్ఞాపకాలని నెమ ర్ వేసుకుంటు అపూర్వ ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

## నర్సిపూడి గ్రామంలో రోడ్డు ప్రారంభం

**ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు**



**ఆలమూరు జనవరి 04సూర్య న్యూస్** మండలం నర్శిపూడి గ్రామంలో హైస్కూల్ వద్ద 8 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు.అలాగే గ్రామంలో 38.9 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న ఓ హెచ్ ఎస్ ఆర్ ట్యాంకుకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమం లో వంటిపల్లి సతీష్, ఈదాల నల్లబాబు, దున్నే స్వామి నాయుడు, రాయుడు వెంకటస్వామి, గుత్తుల శ్రీరాములు, ఉండమట్ల బాలాజీ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్యాపిలి ప్రభుత్వ కళాశాలలో డొక్కా సీతమ్మ
## మధ్యాహ్నం భోజనం పథకం ప్రారంభం

**ప్యాపిలి జనవరి 04 సూర్య న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అధ్యక్షతన డొక్కా సీతమ్మ మధ్యాహ్నా భోజనం పథకం





ప్రారంభించారు. ఈ కార్యక్ర మం లో ముఖ్య అతిధులుగా ఎంపీడీఓ శ్రీనివాసరావ్, ఈఓ ఆర్డి బాలకృష్ణ, ఎస్ఐ మధు సూదన్, మండల విద్యాధికారి వెంకటేష్ నాయక్, హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఖాజా పీరా, మాజి ఎంపిపి శ్రీనివాసులు మాట్లాడుతూ పేద విద్యార్థుల పెన్నిధి... సంస్కరణల రథసారథి రాష్ట్ర మానవ వనరుల శాఖ మాత్యులు నారా లోకేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, సమర్ధవంతంగా నిర్వహిస్తున్న డొక్కాసీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా వర్తింప చేయడం పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు చాలా ఉపయోగకరమైనదని అన్నారు. మండల విద్యాధికారి వెంకటేశ్వర నాయక్, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ మధుసూదన్ మాట్లాడుతూ ఇప్పటిదాకా ఇంటర్ విద్యలో చేరిన కొద్ది నెలల్లోనే డ్రాప్ అవుట్ల సంఖ్య విపరీతంగా ఉండేది. ఈ పథకంతో డ్రాప్ అవుట్ల సమస్య తొలగిపోతుందనే విశ్వాసం ఉంది అన్నారు. సంకల్ప్-2025 పేరిట చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించి ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణతో కూడిన తర్ఫీదు వల్ల ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థుల ఫలితాలు మెరుగవుతుందనే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ప్యాపిలి బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెడ్ మాస్టర్ నెల్లూరుప్ప,తెలుగుదేశం పార్టీ నాయకులు గండికోట పెద్ద రామాంజనేయులు, గొల్ల రామ్మోహన్, ఎస్కె వలి,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# మాదిగలు ,ఇతర ఉప కులాలు ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడ్డారు

**రాజకీయంగా ,ఉపాధి రంగాల్లో అభివృద్ధి లేఖ ఏళ్ళ తరబడి ములుగుతున్నారు**

**జీవించటానికి,కడుపునిండా తినడానికి పోరాటం చేస్తున్నారు..క్లాసిఫికేషన్ ఆఫ్ షెడ్యూల్డ్ కాస్ట్ చైర్మన్ ఆఫ్ వన్ మ్యాన్ కమీషన్ రాజీవ్ రంజన్ మిస్రా వినతి.**

**అందజేసిన మహాజన సైన్యం వెల్ఫేర్ - ఆఫ్ ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ మరియు స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు చేవూరు సురేంద్ర**

**నెల్లూరు జనవరి 04 సూర్య న్యూస్ :** మాదిగలు మరియు ఇతర ఉప కులాలు ఆర్థికంగా సామాజికంగా,రాజకీయంగా మరియు ఉపాధి రంగాల్లో అభివృద్ధి లేఖ ఏళ్ళ తరబడి వెనకబడి కేవలం జీవించటానికి,కడుపునిండా తినడానికి పోరాటం చేస్తూ బ్రతుకుతున్నారు అని మహా జన సైన్యం వ్యవస్థాపకుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు చేవూరు సురేంద్ర అన్నారు శనివారం నెల్లూరు జిల్లాలోని వన్ మ్యాన్ కమిషన్ రాజీవ్ రంజన్ మిస్రా. విచ్చేసిన సందర్భంగా వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్నీ రంగాల్లో రాణించి సమాజంలో అందరితో సమాన అవకాశాలు మరియు సమానంగా జీవన ప్రమాణాలు మెరుగు పడాలంటే ఎస్సీ వర్గీకరణ జరిగి తీరాలి. నారా చంద్రబాబు నాయుడు చొరవతో 2000 లో ఎస్సీ వర్గీకరణ అమలు జరిగింది.దీన్ని జీర్ణించుకోలేని కొన్ని దుష్ట శక్తులు కోర్టుకి వెళ్లి మరి 2004లో రద్దు చేయించాయి.అప్పటి నుండి ఇప్పటి వరకు వారి యొక్క జీవితాలు అగమ్య గోచరంగా



మారాయి.అంతే కాకుండా అన్నీ రంగాల్లో మళ్ళీ వెనుకబాటుతనం ఏర్పడింది.మళ్ళీ మోడీ మరియు సుప్రీం కోర్టు తీర్పు వలన వీరి ఆసలకు రెక్కలు వచ్చాయి.అలాగే సీఎం చంద్రబాబు నాయుడు ముందు చూపు మరియు చొరవతో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీలాంటి ఉన్నతమైన వ్యక్తులతో కమిషన్ వేసి పరిష్కార మార్గం చూపడం మాదిగలకు మరియు మాదిగ ఉప కులాలకు స్వర్ణ యుగం అని చెప్పాలి. దయచేసి ఆయా జాతుల యొక్క సాదక బాధలను,అవమానాలను, వెనుకబాటుతనాన్ని మరియు వారి యొక్క దయనీయమైన జీవన విధానాన్ని వివరించి శాశ్వత పరిష్కారంగా ఎస్సీ వర్గీకరణ చేసి వారి యొక్క బ్రతుకుల్లో వెలుగులు నింపాలని కోరారు.

## కొవ్వూరులో భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కొవ్వూరు జనవరి 04 సూర్య న్యూస్ :** పేద పిల్లలకు ఉచితంగా మధ్యాహ్న భోజనం పెట్టడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అని అన్నారు ఈ సందర్భం గా శనివారం కొవ్వూరు పట్టణంలో ఉన్న బాలిక కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు అనంతరం విద్యార్థులకు భోజనం వడ్డించి అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు .

## వైసీపీ ప్రభుత్వం విద్యారంగాన్ని
# భ్రష్టు పట్టించింది

**ఆలూరు తెదేపా ఇంచార్జి వీర భద్ర గౌడ్**

**ఆలూరు జనవరి 04 సూర్య న్యూస్ :** గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, టిడిపి కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యారంగంలో విశేష సంస్కరణలు





తీసుకువస్తుందని ఆలూరు తెలుగు దేశం పార్టీ ఇంచార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటి సియం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం అవుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 475 జూనియర్ కళాశాలలు ఉన్నాయని,1,48,000 విద్యార్థులు ఉన్నారని, 400 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని, కూటమి ప్రభుత్వం 1800 కోట్లు ఖర్చు పెడుతుందన్నారు.విద్యాశాఖలో ప్రభుత్వం అనేక మార్పులు తీసుకురాబోతోందని,గత ప్రభుత్వం చేసిన తప్పులన్నింటిని సరిదిద్ది విద్యారంగాన్ని గాడిలో పెట్టేందుకు లోకేశ్ శ్రమిస్తున్నారన్నారు.డ్రాపవుట్స్ లేకుండా ప్రతి బిడ్డ కళాశాలకు వచ్చే విధంగా తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, నాడు - నేడు పేరుతో కోట్లు ఖర్చుపెట్టినా కళాశాల లో నాడు లేదు..నేడు లేదని ఈ విద్య సంవత్సరం తల్లికి వందనం ద్వారా 20,వేల రూపాయలు కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు. విద్యార్థులు బయట సమాజంలో ఏమి జరుగుతుంది, ప్రభుత్వం ఏమి చేస్తుంది, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంత ఖర్చు పెడుతుందో విద్యార్థుల తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్య శాఖ అధికారులు కోమల దేవి, చిరంజీవి రెడ్డి, ప్రిన్సిపాల్ రమాదేవి,ఎల్ ఎల్ సి ప్రెసిడెంట్ కిష్టప్ప, మెడికల్ హరి రెడ్డి,అటికెలగుండు సూరి, కొమ్ము రాజు, కిట్టు,మెకానిక్ వీరేష్, కళాశాల సిబ్బంది బివిజి టీం ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కులాలు చీల్చవద్దు సారు అంటూ ఓ అర్జీ

**మా కులంలో ఉప కులాలు ఎందుకు అంటూ మరో వినతులు**

**వన్ మాన్ కమిషన్ కు అర్జీల వెల్లువ**

**363 అర్జీలను అందజేసిన ఎస్సీ పౌరులు, కుల సంఘాలు**

**ఎస్సీ కులాల ఉప వర్గీకరణ పై అర్జీలు స్వీకరించిన చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా**

**ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు అనుకూలంగా, వ్యతిరేకంగా అర్జీలు**

**నెల్లూరు జనవరి0 4 సూర్య న్యూస్** ఎస్సీ కులాల ,ఉప వర్గీకరణకు సంబంధించి విజ్ఞప్తులను స్వీకరించినందుకు నెల్లూరుకు విచ్చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా కు





ఎస్టీ ప్రజలు, కుల సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో అర్జీలు అందజేశారు. శనివారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఎస్సీ కులాల ఉప వర్గీకరణ పై జిల్లా కలెక్టర్ ఆనంద్ తో కలిసి అధికారులతో కమిషన్ చైర్మన్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్సీ ప్రజలు, సంఘాల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. పలువురు కుల సంఘాల నేతలు తమ అభిప్రాయాలను కమిషన్ చైర్మన్ ఎదుట వ్యక్తం చేశారు. ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు అనుకూలంగా, వ్యతిరేకంగా అర్జీలు అందజేశారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకమని, వెనుకబాటుతనానికి అది పరిష్కారం చూపదని కొందరు అర్జీలు అందజేశారు. ఎస్సీలు ఐక్యంగా ఉండాలని, కులగణన పక్కాగా చేపట్టాలని పలువురు కోరారు. ప్రైవేటు సంస్థల్లో కూడా ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలని, క్రిమిలేయర్ సమ్మతం కాదని అర్జీలు అందజేశారు. వర్గీకరణ త్వరగా పూర్తి చేయాలని, రెండు కులాలు ఐక్యంగా కలిసి ఉండడం లేదని కుల సంఘాల నాయకులు కమిషన్ కు వినతి పత్రాలు అందజేశారు. సుప్రీంకోర్టు తీర్పును తాము వ్యతిరేకిస్తున్నామని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కే కట్టుబడి వుండాలని కోరారు. 2021 జనాభా లెక్కలను సమగ్రంగా లెక్కించి కులగణన చేపట్టాలని పలువురు నాయకులు కమిషన్ చైర్మన్ కు వివరించారు. మొత్తం 363 అర్జీలను కమిషన్ చైర్మన్ కు అందజేశారు. దళిత క్రిస్టియన్లను కూడా ఎస్సీలుగా ప్రకటించాలని కోరారు. 85 శాతం మంది మాలలు ఉద్యోగులుగా ఉంటే, కేవలం 15 శాతం మాత్రమే మాదిగలు ఉద్యోగులుగా ఉన్నారని, వెంటనే వర్గీకరణ చేపట్టాలని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో నియమించిన కమిషన్లు అన్నీ కూడా వర్గీకరణకు అనుకూలంగానే తమ నివేదికలు అందించాయని కూడా చైర్మన్ కు కుల సంఘ నేతలు విన్నవించారు. వర్గీకరణను అడ్డుకోవడం మంచిది కాదన్నారు. నెల్లూరు జిల్లాలో ఎస్సీల్లో లేని కులాలను పరిగణలోకి తీసుకోవద్దని కోరారు.గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టడంతో చాలామంది లబ్ధి పొందారని, అనంతరం దీనిని కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం నిలుపుదల చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఎఎస్పీ సౌజన్య, డిఆర్ఓ ఉదయ్ భాస్కర్, కమిషన్ జిల్లా పర్యటన లైజనింగ్ అధికారి, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి పాల్గొన్నారు.

# వేలాది భక్తులతో కిటికిటలాడిన వాడపల్లి

**- స్వామి ఆదాయం 29 లక్షల 93వేల**







**ఆత్రేయపురం జనవరి 04 సూర్య న్యూస్ :** వేలాది భక్తులతో వెంకన్న ఆలయం శనివారం కిటకిటలాడింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో ఎర్రచందనం రూపంలో వెలిసిన వెంకటేశ్వరుడు, ఈ స్వామి ని ఏడు వారాలు ఏడు ప్రదక్షిణాలు ఏడు శనివారాలు చేసినచో కోరిన కోర్కెలు తీరి అనుకున్న పని జరగడంతో, వేలాదిగా దేశ నలుమూలల నుండిభక్తులు తరలివస్తున్నారు. వారి మొక్కిన మొక్కలు తీర్చుకుని స్వామివారిని దర్శించుకుంటున్నారు. విశిష్ట గోదావరిలో పుణ్యస్నానం ఆచరించి మొక్కిన మొక్కు తలనీలాలు అర్పించి ఆలయం చుట్టూ ఏడు ప్రదక్షిణాలు చేసి వెంకటేశ్వర స్వామి దర్శించారు. మరి కొంతమంది కాలనడకన నడిచి వచ్చి మరిమొక్కలు చెల్లించుకున్నారు. ఈ ఆలయానికి వచ్చిమనసులో కోరిక కోరుకుని ఏడి వారాలు ఏడు ప్రదక్షిణాలు చేస్తే కచ్చితంగా కోరిక తీరుతుందని భక్తులు చెబుతున్నారు. ఎంతో నమ్మకంతో ఈ ఆలయానికి వచ్చి స్వామివారిని కోరుకోవాలని భక్తులు వివరించారు. అనంతరం అష్టోత్తర పూజల పాల్గొన్నారు.ఈ ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఆలయ పరిసరాలు పర్యావేక్షిస్తూ సిబ్బందికి భక్తుల పట్ల తగు సూచనలు ఇస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. అత్యంత వైభవంగా వచ్చిన భక్తులకు నిత్య అన్నదానము నిర్వహించారు. శనివారం ఆలయ అధికారులు వచ్చిన భక్తులకు ప్రత్యేక బస్సులను రావులపాలెం, రాజమండ్రి, ఉభయగోదావరి జిల్లాల నుండి ప్రత్యేకంగా వాడపల్లి నడిపారు.అలాగే వివిధ ప్రత్యేక దర్శనాలు స్వామి వారి లడ్డు ప్రసాదాల, ఆన్లైన్, స్వామి వారి కళ్యాణం టికెట్లు, ద్వారా ఆదాయం,29 లక్షల 93వేల,74, ఆలయ డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన

# ఎమ్మెల్యే,ఎంపీ

**రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే సత్యానందరావు,ఎంపీ హరీష్**

**రావులపాలెం జనవరి 04సూర్య న్యూస్ :** దూర ప్రాంత విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన (మిడ్ డే మీల్స్) పథకం





తీసుకొచ్చిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే సత్యానంద రావు, అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మధూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఆరోగ్యకరమైన భోజనం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ పథకానికి 1854 కోట్లు ఖర్చు అవుతుందని కేంద్రం 422 కోట్లు భరిస్తుందని వ సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నారా చంద్రబాబు నాయుడు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. తరువాత వచ్చిన జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ఈ పథకాన్ని రద్దు చేసిందన్నారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ పథకాన్ని తిరిగి అమలులోకి తెచ్చారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఈ పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టారని మన ప్రాంతానికి చెందిన సీతమ్మ పేరు పెట్టడం గర్వ కారణమని సత్యానందరావు అన్నారు. సత్యానందరావు,హరీష్ లు విద్యార్థులకు భోజనాలు వడ్డించిన అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజన చేస్తూ విద్యార్థులను భోజన పథకం గురించి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పాదయాత్రలో లోకేష్ యువతకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారు : ఎంపీ హరీష్ ఎన్నికల ముందు పాదయాత్ర చేస్తున్న సమయంలో నారా లోకేష్ యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. విద్యా శాఖా మంత్రిగా నారా లోకేష్ తన శాఖలో సమూల సంస్కరణలు తీసుకొస్తున్నారు అన్నారు. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కె వి సత్యనారాయణ రెడ్డీ, తెలుగుదేశం మండల అధ్యక్షులు గుత్తుల పట్టాభి రామారావు , తెలుగు యువత చిలువూరి సతీష్ రాజు,వెలగల శ్రీనివాస్ రెడ్డీ, పెచ్చేటి చిన్నారావు, కాస సాగర్, చవల జగన్నాధం, సిద్దిరెడ్డి శ్రీను, పడాల బుల్లి కొండారెడ్డి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కళాశాలల అభివృద్ధి...

## కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**- పాలూరు తెదేపా ఇన్చార్జి బి. వీరభద్ర గౌడ్**

**కర్నూలు బ్యూరో జనవరి 04 సూర్య న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తోనే కళాశాల అభివృద్ధి సాధ్యమని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఆలూరు






నియోజకవర్గంలోని ఆస్పరి మండల కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాలలో ఆయన శనివారం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఆయనకు కళాశాల బృందం మరియు స్థానిక నేతలు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం కళాశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారంగా నాణ్యతతో వండి విద్యార్థులకు వడ్డించాలని భోజన పథకం నిర్వహించే ఏజెన్సీ కి సూచించారు. అలాగే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ముందు నాణ్యమైన ఆహారం మరియు పరిశుభ్రత గల వాతావరణం ఎంతో అవసరమని ఆ తర్వాతే వారు విద్యలో రాణిస్తారని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బి వి జి అభిమానులు, తెదేపా కార్యకర్తలు , నాయకులు తెలుగు యువత నాయకులు ,ఐ.టి.డి.పి టీఎన్ఎస్ఎఫ్, కూటమి పార్టీల నాయకులు తదితరులతో పాటు కళాశాల విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందేల నిర్వహణపై డివిజన్ స్థాయి సమీక్ష

**కొవ్వూరు జనవరి 04 సూర్య న్యూస్ :** కొవ్వూరు డివిజన్ లో సంక్రాంతి సందర్భంగా కోడిపందాలపై ప్రత్యేక నిఘ ఉంచాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు డివిజన్



స్థాయి అధికారులతో కోడిపందాలపై శుక్రవారం ఆర్డిఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు కోడిపందాల బిర్లు ఏర్పాటు చేస్తున్న వారిపై చర్యలకు ఆదేశాలు జారీ చేశారు కత్తులు కట్టే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయాలని సూచించారు పోలీస్ రెవెన్యూ అధికారులతో ఆర్డిఓ సమీక్షించారు.

### అట్టహాసంగా ఆలూరులో డొక్కా సీతమ్మ...

# మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవం

**డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి**

**కర్నూలు బ్యూరో జనవరి 04 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం మొత్తం మీద ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాలలో నిరుపేద విద్యార్థుల కోసం అలాగే కళాశాల విద్యార్థుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో లాంచనంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం కోసం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బి విరుపాక్షి ఆయా కళాశాలలకు చేరుకొని పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఆయనకు కళాశాల అధ్యాపక, కళాశాల బృందము మరియు స్థానిక వైకాపా నేతలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం ప్రారంభించటం ఎంతో హర్షించదగ్గ విషయమని కళాశాల విద్యార్థులు కళాశాల పట్ల మరియు విద్యాభ్యాసం పట్ల మరింత చేరువ కావటం కోసం ఇలాంటి పథకాన్ని ప్రవేశపెట్టటం సంతోషదాయకమని అన్నారు. అలాగే గతంలో కూడా వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా కళాశాలలకు పూర్వవైభవాన్ని తీసుకురావడం కోసం వసతి విద్యా దీవెన లాంటి పథకాలను



ప్రవేశపెట్టారని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆయా పథకాలను నీరుగార్చిందని అన్నారు. అలాగే విద్యార్థులు మునుముందు వారి మంచి భవిష్యత్తు కోసం చదువును కష్టంగా కాక ఇష్టంగా చదువుకొని తమ కళాశాలకు అధ్యాపకులకు తమ గ్రామానికి నియోజకవర్గానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం వైకాపా ముఖ్య



నేతలు జూటూరు మారయ్య, వైకాపా మండల కో కన్వీనర్ అరికెర వీరేష్, ఎంపీటీసీ భాస్కర్ నాయుడు, వైకాపా నాయకులు కార్యకర్తలు మరియు కళాశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఇంగ్లీష్ మీడియం రద్దు చేస్తే

## ఊరుకునేది లేదు



**కొవ్వూరు జనవరి 04 సూర్య న్యూస్ :** తెలుగు భాష వికాసం ముసుగులో బడుగుల విద్యా భవిష్యత్‌ను నాశనం చేయవద్దని మాలసంఘాల కన్వీనర్ బొంతా శ్యామ్ రవిప్రకాష్ శుక్రవారం అన్నారు శుక్రవారం సాయంత్రం కొవ్వూరులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలోని ఇంగ్లీష్ మీడియాన్ని రద్దు చేయాలని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రమణ పేర్కొనడం కుల దురాహంకరానికి నిదర్శనమన్నారు ఈసందర్భం గా ప్రభుత్వం పాఠశాలలోని ఇంగ్లీష్ మీడియాన్ని రద్దు చేస్తే పోరాటం చేస్తామని హెచ్చరించారు .

## నిరుద్యోగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ..

**మూన్ సోషల్ సర్వీస్ ఫౌండేషన్ చైర్ పర్సన్: షేక్ రబియ**

**నెల్లూరు జనవరి 04 సూర్య న్యూస్** నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో మూన్ సోషల్ సర్వీస్ ఫౌండేషన్ చైర్ పర్సన్ షేక్ రబియ




మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ సంస్థ ద్వారా అనుమతి పొంది నెల్లూరు జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ఈడబ్ల్యూఎస్ నిరుద్యోగ విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఇచ్చి తదనంతరం ప్రవేశ పరీక్ష నిర్వహించి అందులో విజయం సాధించిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం హెూటల్ అభిరామి వెనుక భాగంలో కల సికిందర్ కేఫ్ మిద్దె పైన కార్యాలయం నందు రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలియజేశారు దీనికి సంబంధించి ఈ క్రింది నెంబర్ కు 6281259285 సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సలీం, సాయి కుమార్ రెడ్డి, షేక్ ఆయేషా, రఫీ , కల్పలత, మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటలతో

## విద్య ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి

**రుద్రవరం జనవరి 04 సూర్య న్యూస్** అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటలతో విద్యా నేర్పడం జరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి తెలిపారు. శనివారం మండలంలోని కోటకొండ గ్రామంలో ఉన్న 2వ అంగన్వాడి కేంద్రం తో పాటు మండల కేంద్రం రుద్రవరం లో ఉన్న 9 అంగన్వాడి కేంద్రాలు 1 మినీ అంగన్వాడి కేంద్రం, కొండమాయపల్లి, నరసాపురం, ఆర్ నాగులవరం, ఆయా అంగనవాడి కేంద్రాలలో బాల్యా



రంభం సంరక్షణ మరియు విద్య( ఈ సి సి ఈ డే )నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రీ స్కూల్ పిల్లల తల్లులు , గర్భవతులు, బాలింతలు హాజరయ్యారు. కోటకొండ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రతి నెల 5వ తేదీ ఈ మీటింగ్ నిర్వహించడం జరుగుతుంది. గత నెలలో జరిగిన ఆక్టివిటీస్ ఈ రోజున పిల్లల చే తల్లుల ముందర ప్రదర్శించబడును. ఆట, మాట,పాట ,కథ, సృజనాత్మకత, సంసిద్ధత వంటి కార్యక్రమాల ద్వారా 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు విద్య నేర్పించబడును. ఈ ఆక్టివిటీస్ ద్వారా పిల్లలలో శారీరక అభివృద్ధి, మానసిక అభివృద్ధి, ఉద్వేగా అభివృద్ధి, సాంఘిక అభివృద్ధి, భాషా అభివృద్ధి మేథో అభివృద్ధి జరుగును. ఈరోజు పిల్లలతో అంకెలతో ఆటలు, అంకెలతో పాటలు చెప్పించడం జరిగింది. మార్కెట్ కి వెళ్లి కూరగాయలు , ఆకు కూరలు కొంటున్నట్లు, అమ్ముతున్నట్లు పిల్లలచే రోల్ ప్లే చేయించడం జరిగింది. ప్రీ స్కూల్ కార్నర్ ఏర్పాటు చేయడం జరిగినది. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడికి పంపించాలని తల్లులకు మోటివేషన్ చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు తిరుపాలమ్మ, సునీత, లక్ష్మీ గోవిందమ్మ,సువర్ణ , దేవమ్మ, సుశీలమ్మ, సుజాత, సరిత, రసూల్ బి, లక్ష్మీ గుర్రమ్మ, మాబుచాన్ , సరోజమ్మ, పంచాయతీ కార్యదర్శులు, మహిళా మహిళా పోలీసులు, అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

### నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన

## ఎంపీడీవో మీసాల వెంకటేశ్వర్లు

**దుత్తలూరు జనవరి 04 సూర్య న్యూస్** దుత్తలూరు మండల ఎంపీడీవో మీసాల వెంకటేశ్వర్లు ఉదయగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కాకర్ల సురేష్ గారిని శనివారం వింజమూరులోని టిడిపి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి నూతన



సంవత్సరపు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కరించే దిశలో

# సూర్య వెలుగు ఎంతో ఉపయోగకరం

**నియోజకవర్గ టిడిపి నాయకులు చినబాబు**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 04 సూర్య న్యూస్** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విషయంలో పత్రికలు ఎంతో ఉపయోగకరం అని తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట శాసనసభ్యుని సోదరుడు, తెలుగుదేశం పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరామ్ ధనుంజయ్ (చినబాబు) అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయ ఆవరణలో శనివారం సూర్య వెలుగు దినపత్రిక. క్యాలెండర్ను చినబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విషయంలో పత్రికలు ఎంతో దోహదపడతాయన్నారు. సూర్య వెలుగు క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న పలువురు పెద్దలు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాయగల పత్రిక ' సూర్య వెలుగు ' అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు కట్ట వెంకట నరసయ్య, పెనుగంచిప్రోలు



మండల పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, జగ్గయ్యపేట మండల బీసీ నాయకులు గడ్డం హుస్సేన్, షేర్ మహమ్మద్ పేట గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ సుభాని, మాజీ వైస్ ప్రెసిడెంట్ బడేమియా, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నాగుల్ మీరా, సీనియర్ పాత్రికేయులు వంశీ, అన్నెపాగ శ్రీనివాసరావు తోబాటు విజయరామరాజు, దుర్గయ్య, గుంజ నరసయ్య వెంకట్ ,మనేంద్ర, బాల, మెట్టెల రమణ, లింగం, నాగేశ్వరావు, అన్నెపాగ సురేష్,హరిబాబు సుధాకర్ పాత కోటి తేజస్, పాత కోటి వెంకటేశ్వర్లు,రవితేజ, పెద్ద దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## వితంతువులకు పేదవారికి...
# నిత్యావసర సరుకులు పంపిణీ



**దుత్తలూరు జనవరి 04 సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం న్యూ రామచంద్రాపురం గ్రామంలో గల మహిమ వర్షిప్ సంఘ కాపరి జాషువా డానియల్, ఈఎంసీ ఫౌండేషన్ వారికి వితంతువులు, పేదవారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని కోరగా, వారి కోరిక మేరకు శనివారం స్థానిక సంఘ కాపరి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వా హకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, ఈరోజున బుచ్చిరెడ్డి పాలెం, న్యూ రామచంద్రాపురంలో వితంతువులకు, పేదవారికి నిత్యావసర సరుకుల పంపిణీ చేయడం జరిగిందని, అలాగే ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి జాషువా డానియల్, బ్రదర్ రవి, పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యున్నతి కోసం డొక్కా సీతమ్మ
# మధ్యాహ్నం భోజనం పథకం

-ప్రధానోపాధ్యాయులు ప్రవీణ

**హొళగుంద జనవరి 4 సూర్య న్యూస్:** విద్యార్థుల అభ్యున్నతి కోసం మరియు కళాశాలలను అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా డొక్కా సీతమ్మ భోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆమె కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంఈఓ జగన్నాథం, సత్య నారాయణ, కూటమి నాయ కులు మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్, విక్రమ్ రాజు,జడ్పిటిసి బావ శేషప్ప, ఎంపీపీ తనయుడు ఈసా, వైస్ ఎంపీపీ భర్త హనుమప్ప, తెదేపా కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, తెదేపా రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కె.ఆదాం, మాజీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ కే. జాకీర్, సిబిఎన్ ఆర్మీ మోయిన్, సినిమా గోపాల్ రెడ్డి, ఎంపీటీసీలు షేక్షావలి, దళిత సంఘ నాయకులు దుర్గాప్రసాద్, జనసేన అశోక్,ఎస్సై బాల నరసింహులు, జీపఉ పాఠశాల హెచ్ఎం నజీర్ అహ్మద్,తదితరులతో లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి పలువురు వక్తలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లోనే విద్యార్థుల అత్యున్నత భవిష్యత్తు సాధ్యమనే ఇందుకు ఇప్పటికే కూటమి ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువస్తున్నారని అన్నారు. విద్యార్థులు సమాజంలో మంచి నడవడికతో మెలగాలని అలాగే విద్యలో సైతం అత్యున్నత శిఖరాలను చేరుకునేందుకు కష్టపడాలని సూచించారు. అనంతరం సమావేశానంతరం కళాశాల సిబ్బంది కూటమి నాయకులకు మరియు కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అలాగే విద్యార్థులకు వంట ఏజెన్సీ వారు నాణ్యమైన భోజనాన్ని అందుకోవాలని విద్యార్థులతో పాటు కూర్చుని భోజనం చేస్తూ వారంతా భోజన నాణ్యతను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తెదేపా యువ నాయకులు తిక్క స్వామి, విజయ్, బుడగ జంగాల రామాంజిని, తదితర కూటమి నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.





## మృతులు కుటుంబాలను పరామర్శించిన బండారు శ్రీనివాస్



**ఆలమూరు జనవరి 04సూర్య న్యూస్ :** ఆలమూరు మండలం పెదపళ్ల గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ శనివారం పరామర్శించారు. అల్లూరి బూసియ్య పట్ల సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులు అల్లూరి సత్యనారాయణ తదితరులను పరామర్శించారు. అలాగే ఇటీవల మృతి చెందిన గార్లపాటి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులైన ఆనందరావు మురళి గోపిలను బండారు శ్రీనివాస్ పరామర్శించారు. శ్రీనివాస్ వెంట జనసేన పార్టీ నాయకులు గారపాటి శ్రీనివాస్ చౌదరి సూరపురెడ్డి సత్య, సలాది జయప్రకాశ్ నారాయణ, బాబీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాముహిక హనుమాన్ చాలీసా పారాయణము

**ఏపీ స్టేట్ బ్యూరో జనవరి 04 సూర్య న్యూస్ :** నగరంలో నేడు హనుమాన్ చాలీసా పారాయణ ప్రచార సమితి ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం ఆర్ట్స్ కళాశాల మైదానం లో ఉదయం 11 గంటలకు రాజ మహేంద్రవరం జోన్ కమాండెంట్ ఎస్పీ డాక్టర్ కొండా నరసిం హారావు దంపతుల శంఖారావంతో హను మాన్ చాలీసా కార్య క్రమం ప్రారంభమై అనంతరం ధర్మ జాగ రణ సమితి ఆలే శాంతి , భవద్గీత ఫౌండేషన్ బ్రహ్మశ్రీ, గంగాధర శాస్త్రి మరియు మంత్రాలయ పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ శ్రీ పాదుల వారు మాట్లాడారు.అనంతరం హంపి పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతీ మహా స్వాములు మాట్లాడడం జరిగినది. ఈ సందర్భంగా పీఠాధిపతులు మాట్లాడుతూ.... హనుమంతుని చరిత్ర హనుమంతుని జీవిత గాధ హనుమంతుని విద్యార్థులకు ఈ విధంగా ఆదర్శప్రాయుడుని విద్యార్థులు ఆయనని చూసి చాలా పాఠాలు నేర్చుకోవాలన్న విషయాన్ని పూర్తిగా తెలియజేశారు. బుద్ధిని, ధైర్యాన్ని ,ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించేవాడు హనుమంతులు అని ఉపదేశించారు. అనంతరం బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పుర ప్రముఖులకు ఆశీర్వాదం అందజేశారు. హనుమాన్ స్వామి భక్తులు, నగర ప్రముఖులు మాల ధారణ స్వాములు అందరూ ఈ కార్యక్రమంలో దాదాపుగా 20 వేల మంది కి పైగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రమోద్ స్వామి, సుంకు వేణుగోపాల్, ఆకుల రాఘవేంద్ర, ఎమ్రాల్డ్ రమణ, టీచర్ ప్రసాద్, సత్యనారాయణ కామర్స్ రఘు ,మురళి, రవి, హర్షద్ జైన్, రామకృష్ణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.






# విద్యతోనే ఉజ్వల భవిత

### ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యారంగంలో విశేష సంస్కరణలు

### అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు బంగారు భవిష్యత్తు పొందాలి...మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు

### స్థానిక వీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం.

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 04 సూర్య న్యూస్** విద్యతోనే ఉజ్వల భవిత ఉంటుంది.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యారంగంలో విశేష సంస్కరణలు అమలు చేస్తున్నాం. అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థులు బంగారు భవిష్యత్తు పొందాలి." అని ఎన్టీఆర్ జిల్లా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరంలోని వీ.వీ.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని గౌరవ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. మెనూలో చేర్చిన ఆహార పదార్థాలు పరిశీలించారు. రుచితో పాటు శుచిగా భోజనాన్ని విద్యార్థులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ప్రార్థనా గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలులోకి తీసుకువచ్చారు. ఇంటర్మీడియట్ విద్యను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారు నిర్మాణాత్మక చర్యలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు.గత ప్రభుత్వ విధానాలతో నిర్వీర్యమైన ఇంటర్ విద్యను గాడిలో పెట్టేందుకు కూటమి



ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల హాజరుశాతం, పోషకాహారం పంపిణీ, అత్యుత్తమ ఫలితాల సాధనకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకే భోజన మెనూలో కూడా మార్పులు చేసింది. జూనియర్ కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సంకల్ప్ పేరిట వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. దీనికోసం సాయంత్రం అదనంగా గంట సమయం కళాశాలలో స్టడీ అవర్ ఏర్పాటు చేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణతో విద్యార్థులు స్టడీ అవర్స్ ను సైతం చక్కగా సద్వినియోగం చేసుకోవాలి.అధ్యాపకులు అంకితభావంతో పనిచేయాలి. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా వారిని నిరంతరం పర్యవేక్షించాలి. ముఖ్యంగా దినదినాభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సృజనాత్మకతను పెంచుకోవడానికి వినియోగించాలి.స్మార్ట్ ఫోన్లను, కంప్యూటర్లను, వాటిలో ఉండే సమాచారాన్ని సద్వినియోగం చేసుకోవాలి. వాటివల్ల మంచి ఎంత ఉంటుందో...చెడు కూడా అంతే ఉంటుంది. మంచిని గ్రహించి, చెడుకు దూరంగా ఉండాలి.విద్యార్థులు సానుకూల దృక్పథం, క్రమశిక్షణ, పట్టుదల, సమయస్ఫూర్తి, కార్యదీక్ష, అంకితభావం, తెలివితేటలు, చురుకుదనం కలిగిఉండాలి. ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన కలిగిఉండాలి. విద్యార్థుల తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలి. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారు చెప్పిన విధంగా కలలు కని, వాటిని సాకారం చేసుకోవాలి. నేడు గొప్పవాళ్లుగా ఎదిగిన ఎందరో మహానుభావులందరూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.విద్యార్థులకు ప్రేరణ కలిగించే గొప్పవాళ్ళ విజయాలను వివరించారు. అనంతరం పి.ఆర్.టి.యు క్యాలెండర్లు, సేన దినపత్రిక క్యాలెండర్లను శాసనసభ్యులు కృష్ణప్రసాదు గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం




**దేవరపల్లి జనవరి04 సూర్య న్యూస్** మండల పరిధిలో ని ఎర్నగూడెం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా మద్దిపాటి వెంకటరాజు గోపాలపురం నియోజకవర్గం జనసేన ఇన్చార్జి దొడ్డిగార్ల సువర్ణ రాజు విద్యార్థులు కలిసి భోజనం చేసి సంతృప్తం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

### గుంతకల్లు ప్రభుత్వ ఎస్ కే పి ఇంటర్ కళాశాల యందు
## మధ్యాహ్న భోజనం ప్రారంభం

**గుంతకల్లు జనవరి 04 సూర్య న్యూస్ :** పట్టణం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్లు పట్టణం ఎస్ కే పి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం కి గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుమ్మ నూరు నారాయణ స్వామి సూచనలతో తెలుగు దేశం పార్టీ నాయకులు బండారు ఆనంద్, టిడిపిలీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి,ఆమ్లెట్ మస్తాన్ గుమ్మనూరు వెంకటేశ్వర్లు, తలారి మస్తానప్ప,యాదవ్,అంజి, కౌన్సిలర్లు ప్రభాకర్, మహాలక్ష్మి, కృపాకర్,పత్తిహిమబిందు,తదితరులు హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ భవాని, ఈ కార్యక్రమానికి అధికారులు డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, ఎంపీడీవో శ్రీకాంత్, ఎంఈఓలు కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు. కూటమి నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని విద్యార్థులతో కలిసి వడ్డించారు.






### అంధుల జీవితాల్లో వెలుగు
## లూయిస్ బ్రెయిలీ

మేయర్ స్రవంతి జయవర్ధన్

**నెల్లూరు జనవరి04 సూర్య న్యూస్ :** బ్రెయిలీ లిపిని కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జనవరి 4న 'ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం' జరుపుకుంటారని, అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ స్మరించుకున్నారు. స్థానిక కలెక్టర్ బంగ్లా సమీపంలోని పార్కులో లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి మేయర్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బ్రెయిలీ లిపి ఆవిష్కరణ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంధులు మెరుగైన జీవితాన్ని గడుపుతున్నారని, అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. బ్రెయిలీ లిపి పేరుతో ప్రింటింగ్, రైటింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసిన ఫ్రెంచ్ ఉపాధ్యాయుడు బ్రెయిలీ అని, ఈ లిపిని అంధులు రాయడానికి, చదవడానికి విస్తృతంగా ఉపయోగిస్తారని వివరించారు.



### తలస్సేమియా పేషెంట్ కు రక్తం ఇప్పిచ్చిన
## లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్

**గుంతకల్లు జనవరి 04 సూర్య న్యూస్ :** గుత్తి పట్టణంలోని శ్రీ శరవణ హాస్పిటల్ నందు దైవ కృప అనే తలస్సేమియా పేషెంట్ కు ఏ పాజిటివ్ రక్తం అవసరం కాగా గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ని సంప్రదించగా ఏ పాజిటివ్ రక్తదాత జియో ఇంజనీర్ సురేంద్ర రెడ్డి కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి గోపి బ్లడ్ బ్యాంక్ వచ్చి రక్తదానం చేశాడు. సకాలంలో స్పందించిన ఏ పాజిటివ్ రక్తదాతకి మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈరోజుతో 29వ సారి రక్తదానం చేశాడు.ఈ కార్యక్రమంలో మనోహర్, ఉదయ్ పాల్గొన్నారు.



# నా హయాంలో రెండు మున్సిపల్ కళాశాలను ఏర్పాటు చేయటం ఎంతో సంతృప్తినిస్తుంది

**ఇక్కడ చదివిన పిల్లలు ఎంతో ఉన్నత స్థాయికి చేరాలి ..కళాశాలలకు గతంలో నారాయణ విద్యాసంస్థల నుంచి ఫ్రీ మెటీరియల్స్, లెక్చరర్స్ వచ్చేవారు**

**తిరిగి అదే విధంగా చర్యలు తీసుకోవాలని నారాయణ ను కోరుతున్నా...షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు**

**నెల్లూరు జనవరి 04 సూర్య న్యూస్** నెల్లూరు నగరంలోని వి ఆర్ మరియు పిఎన్ఎం మున్సిపల్ జూనియర్ కళాశాల లలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, కమీషనర్ సూర్య తేజ తో కలిసి ప్రారంభించారు. ముందుగా విఆర్ కళాశాల నందు పథకాన్ని ప్రారంభించి పిల్లలకు భోజనాన్ని స్వయంగా వడ్డించారు. అనంతరం పిఎన్ఎం కళాశాల నందు పథకాన్ని ప్రారంభించి పిల్లలకు వడ్డించారు. ఈ సందర్భంగా పిఎన్ఎం కళాశాలలో చదువుతున్న విద్యార్థులు వారికి మరుగుదొడ్లు, త్రాగునీటి సమస్య ఉందని అబ్దుల్ అజీజ్ దృష్టికి తీసుకొని వచ్చారు. వెంటనే స్పందించిన అబ్దుల్ అజీజ్ కమిషనర్ కు సంబంధించిన ఏ ఈ కి ఫోన్ చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ కామెంట్స్ ఆకలి తీర్చే అన్నపూర్ణమ్మ డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్నం బడి భోజన పథకాన్ని ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా నారా లోకేష్ కి ధన్యవాదాలు. రాష్ట్రంలోని 44129 స్కూల్లు కాలేజీల్లో పౌష్టికాహారాలతో కూడిన ఆహారాన్ని 33 లక్షల 81 వేల మంది విద్యార్థులకు అందిస్తున్నాం. ప్రభుత్వం ఎన్ని కష్టాల్లో



ఉన్న భావితరాల భవిష్యత్తు అయిన విద్యార్థులు ఆహారం కోసం ఎవరూ చదువు మానేయకూడదు అన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని తీసుకుని వచ్చారు. వారానికి ఐదు రోజులు ఉడకబెట్టిన గుడ్డు చిక్కి పెడుతున్నారు ప్రాంతాల వారీగా ఆహార అలవాట్లును బట్టి మెనూ రూపొందించారు. కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి 1850 కోట్లు ఖర్చు చేశారు కూటమి ప్రభుత్వం విద్యార్థులకు బాగా సహకరిస్తుంది. విద్యార్థులు మంచిగా చదివి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకుని రావాలి. ప్రభుత్వ కళాశాలలతో పాటు రాష్ట్రంలో ఉన్న ఏకైక మున్సిపల్ కళాశాలకు కూడా మధ్యాహ్న బడి భోజన పథకానికి పర్మిషన్ తీసుకువచ్చిన కమిషనర్ కు ధన్యవాదాలు.నారాయణ మంత్రిగా నేను మేరుగా ఉన్నప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ నుంచి తెచ్చిన కళాశాలలు ఇవి. ఇక్కడ చదివిన పిల్లలు ఎంతో ఉన్నత స్థానాలు ఎదిగారు వాళ్లను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది. అమ్మాయిల కోసం ప్రత్యేకంగా పిఎన్ఎం మహిళా స్కూల్ మరియు మహిళా జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశాం. నా హయాంలో రెండు మున్సిపల్ కళాశాలను ఏర్పాటు చేయటం ఎంతో సంతృప్తినిస్తుంది. కళాశాలలు ఏర్పాటు చేసినప్పుడు నారాయణ విద్యాసంస్థల నుండి ఫ్రీ మెటీరియల్ ఫ్రీ లెక్చరర్స్ వచ్చేవారు. తిరిగి అదే విధంగా చర్యలు తీసుకోవాలని మీడియా ముఖంగా నారాయణను కోరుతున్నా.కార్యక్రమంలో డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ హైఫా,కళాశాలల ఇంచార్జ్ రాజేంద్ర, జాఫర్ షరీఫ్, నన్నేసాహెబ్, దర్శి హరికృష్ణ, ఏడుకొండలు, శ్రీలక్ష్మి, శ్రీదేవి, ఉస్మాన్, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే
# ప్రభుత్వ లక్ష్యం

**కృష్ణా బ్యూరో జనవరి 04సూర్య న్యూస్ :** ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గనులు భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రాష్ట్రవ్యాప్తంగా





నేటి నుండి ప్రభుత్వం అమలు చేస్తున్న నేపథ్యంలో, మంత్రి జిల్లా కలెక్టర్తో కలసి శనివారం స్థానిక లేడీ యామ్థిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సందర్శించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారి జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచన మేరకు ఈ పథకాన్ని పెట్టారని వారికి ధన్యవాదాలు తెలిపారు. స్వర్గీయ ఎన్టీఆర్ తొలుత రాష్ట్రంలో 2 రూ. కిలో బియ్యం మొదటిసారి రాష్ట్రంలో ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. గురుకులాల విధానాన్ని, అలాగే పేదరికం, డ్రాపవుట్స్ కారణాలతో మొదటిసారిగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రంలో 44,119 పాఠశాలల్లో 33.81 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఇప్పటికే అమలు చేస్తుండగా, నేటి నుండి 475 జూనియర్ కళాశాలలో 1.48 లక్షల మంది విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా కళాశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్ కూడా అందిస్తున్నట్లు తెలిపారు. వీరికి యూనిఫామ్ కూడా ఇవ్వడానికి కృషి చేస్తామన్నారు. మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్ది, రాష్ట్ర ర్యాంకుల సాధనకు కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యం నిర్ణయించుకుని, లక్ష్యసాధనకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని కష్టపడితే సాధించలేనిది ఏమి ఉండదని అన్నారు. ప్రపంచవ్యాప్తం అయిన "హ్యారీ పోట్టర్" నవల రచయిత్రి జెకె రోలింగ్ నా జీవితంలో ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లో కష్టపడి రాసిన నవల ఏ విధంగా ప్రపంచవ్యాప్తం అయ్యిందో కలెక్టర్ సోదాహరణంగా విద్యార్థులకు వివరిస్తూ, ఈమె జీవితాన్ని స్ఫూర్తిగా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి సుందరలక్ష్మి తొలుత కళాశాల ప్రగతి నివేదిక వివరించారు. "డ్రగ్స్ వద్దు బ్రో" అంటూ విద్యార్థులచే మత్తు పానీయాలు, మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ఫలితాలు వివరిస్తూ, వాటి జోలికి వెళ్ళ వద్దని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు బండి రామకృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గోపు సత్యనారాయణ, డీఈవో పి వి జె రామారావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పి.బి సాల్మన్ రాజు, ఎంఈఓ దుర్గాప్రసాద్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మెటిల్డారాణి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ నిధులు మళ్ళింపు పై విచారణ

**చిలమత్తూరు (రూరల్) జనవరి0 4 సూర్య న్యూస్** చిలమత్తూరు గ్రామ పంచాయితీలో గత కొన్ని రోజులుగా బోరు బిల్లులు మరియు ఇతరత్రా నిధులు మళ్ళింపు పై వస్తున్న



ఆరోపణలు గురించి శనివారం పంచాయతీరాజ్ జిల్లా అధికారులు డి ఎల్ పి ఓ, ఈ ఓ ఆర్ డి చిలమత్తూరు పంచాయతీ కార్యాలయం నందు గత పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ సర్పంచ్ మరియు ఇతరత్రా సిబ్బంది సమక్షంలో విచారణ చేపట్టారు. విచారణ లో సంబంధిత బిల్లులు అన్ని సక్రమంగా ఉన్నాయ లేదా అనే విషయం పరిశీలించడానికి బిల్లులకు సంబంధించిన రికార్డులను జిల్లా కార్యాలయంకి తీసుకెళ్ళి నట్లు తెలిసినది. తదుపరి విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఈ ఓ ఆర్ డి ప్రభుదాస్ తెలిపారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు

**రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి ప్రభుత్వం అమలు**

**రాష్ట్రంలో 44,119 పాఠశాలల్లో 33.81 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం**

**తూర్పుగోదావరి /సీతానగరం జనవరి 04 సూర్య న్యూస్** స్థానిక సీతానగరం మండలంలో జూనియర్ హై స్కూల్ వద్ద ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని





రాజానగరం శాసనసభ్య బత్తుల బలరామ కృష్ణ అలాగే రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి ప్రభుత్వం అమలు చేస్తున్న నేపథ్యంలో, ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బొడ్డు వెంకటరమణ చౌదరితో కలసి శనివారం సీతానగరం స్థానిక జూనియర్ కళాశాల సందర్శించి, విద్యార్థు ల తో కలిసి భోజనం చేసి, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో బత్తుల మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారి జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించడం సంతోషంగా ఉందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆలోచన మేరకు ఈ పథకాన్ని పెట్టారని వారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే పేదరికం కారణాలతో మొదటిసారిగా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రంలో 44,119 పాఠశాలల్లో 33.81 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఇప్పటికే అమలు చేస్తుండగా, నేటి నుండి 475 జూనియర్ కళాశాలలో 1.48 లక్షల మంది విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్ది, రాష్ట్ర ర్యాంకుల సాధనకు కృషి చేస్తున్నారని విద్యార్థులు తమ జీవిత లక్ష్యం నిర్ణయించుకుని, లక్ష్యసాధనకు పట్టుదలతో కృషి చేయాలనిజీవితాన్ని స్ఫూర్తిగా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని బత్తుల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్డీఏ కూటమి నాయకులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల లబ్ధి

**లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలు...జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల జనవరి 04 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి సందర్భంగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వికలాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా, డిఇఓ జనార్దన్ రెడ్డి, జాతీయ అంధుల సంస్థ అధ్యక్షులు అనిల్, సుబ్రహ్మణ్యం, పుష్పరాజు, జనరల్ సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి, విజువల్లి చాలెంజ్డ్ ఎంప్లాయ్ ప్రెసిడెంట్ ఓబులేష్, వీరేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేకూరుస్తోందన్నారు. ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను అప్డేట్ చేసుకుంటూ వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకునే ప్రయత్నం చేయాలని విభిన్న ప్రతిభావంతులను సూచించారు. 217 సంవత్సరాల తర్వాత కూడా ఫ్రాన్స్ లో జన్మించిన లూయిస్ బ్రెయిలీని స్మరించుకుంటూ వేడుకలు నిర్వహించు




కుంటున్నామని అలాంటి మహనీయ వ్యక్తులు స్ఫూర్తిగా తీసుకొని మసులుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు మనసున్న పెద్ద వాళ్ళని... కల్మషం లేని వ్యక్తులని ఒకటి లోటున్నా ఇంకొక ప్రతిభ భగవంతుడు ఖచ్చితంగా ఇస్తారని ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొనే శక్తి తమలో ఉండాలని కలెక్టర్ అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కింద సబ్సిడీ రుణాలు, చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు ముద్రా రుణాలు, విశ్వకర్మ యోజన పథకం కింద యూనిట్ల మంజూరుకు సంబంధించిన రుణాలన్నీ అర్హులైన వాళ్లందరికీ మంజూరు చేస్తామన్నారు. అంధత్వంతో ఉన్న వ్యక్తులకు పునాది అయిన లిపిని మర్చిపోకుండా నిరంతరాయంగా కొనసాగిస్తూ సామర్థ్యం కలిగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. బోగస్ పెన్షన్ తీసుకుంటున్నట్లు సభ్యులు లేవెత్తిన లేవనెత్తిన అంశాలపై కలెక్టర్ ప్రస్తావిస్తూ రీ వెరిఫికేషన్ నిర్వహించి అనర్హులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శారీరక వైకల్యం 40 శాతం పైబడి ఉన్న విభిన్న ప్రతిభావంతులకు మెడికల్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తామన్నారు. అర్హత కలిగిన వ్యక్తులకు అంత్యోదయ, అన్న యోజన కార్డుల మంజూరుపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అర్హత గల విభిన్న ప్రతిభావంతులకు రెండు సెంట్ల స్థలాన్ని కూడా కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 11వేల టిట్కో గృహాలు వున్నాయని విభిన్న ప్రతిభావంతులకు క్రింది పోర్షన్ లో ప్లాట్లు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ గా తాను వచ్చిన తొలి రోజుల్లోనే విభిన్న ప్రతిభావంతులు అధికారులను కలిసేందుకు అవసరమైన రాంపు, రైలింగ్, వీల్ చైర్స్ ఏర్పాటు చేశామన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న తొమ్మిది ట్రాక్టర్లు సీజ్

**ఎంతటి వారినే ఉపేక్షించేదే లేదు :సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్**

**పామిడి జనవరి 04 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉంచిత ఇసుక ర రవాణా చార్జీలు తప్ప ఇసుక ఫ్రీ చెప్పిన కొంతమంది నిబంధనలకు




విరుద్ధంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారంతో గుంతకల్లు నియోజకవర్గం పామిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి స్వయానా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 9 ట్రాక్టర్లు సిజ్ చేసి కోర్టుకు పంపించారు అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు ఎందుకంటే చాలామంది నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారంతో అర్థరాత్రి సమయంలో పోలీస్ సిబ్బందితో వెళ్లి ట్రాక్టర్లు అడ్డుకొని సీజ్ చేయడం జరిగింది ఎందుకంటే విచ్చలవిడిగా ప్రజలకు ట్రాక్టర్ల వారు సొమ్ము చేసుకుంటున్నారు అలాంటివి పక్కనపెట్టి నిజాయితీగా పర్మిషన్ ఉంటేనే ట్రాక్టర్లు ఇసుక తరలించలి లేకపోతే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని సీఐ యుగంధర్ హెచ్చరించారు.

## త్రాగు నీటి సరఫరా ను సక్రమంగా నిర్వహించాలి

**పత్తికొండ డివిజనల్ పంచాయతీ అధికారి వీరభద్రప్ప**

**కర్నూలు బ్యూరో జనవరి 04 సూర్య న్యూస్:** త్రాగు నీటిసరఫరా సక్రమంగా నిర్వహించాలని పత్తికొండ డివిజనల్ పంచాయతీ అధికారి వీరభద్రప్ప సూచించారు.. శనివారం ఆలూరు గ్రామ పంచాయతీ



కార్యాలయం లో వాటర్ మెన్ లతో మాట్లాడారు..పట్టణం లో త్రాగు నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా షెడ్యూల్ ప్రకారం సరఫరా చేయాలన్నారు..అలాగే ఒహెచ్ ఆర్ ట్యాంక్ లు కూడా శుభ్రంగా ఉంచాలన్నారు..ఎప్పటికప్పుడు పైపు లైన్ లు లీకేజి లు లేకుండా చూడాలన్నారు..త్రాగు నీటి ని పొదుపుగా వాడుకోవాలని ..నీటిని వృధా చేయవద్దని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.. ఆయన వెంట ఈఓ ప్రభాకర్ రావ్ పాల్గొన్నారు.

## ఘనంగా లూయిస్ బ్రెయిలీ దినోత్సవం


**ఆలూరు జనవరి 04 సూర్య న్యూస్:** స్థానిక భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ దినోత్సవం సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల. వేశారు. అనంతరం ఎం ఈ ఓ లు కోమల దేవి,చిరంజీవి




రెడ్డి లు లూయిస్ బ్రెయిలీ చేసినటువంటి సేవలను కొనియాడారు. అనంతరం ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఆటల పోటీలు నిర్వ హించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు గోవిందప్ప , భవిత కేంద్ర ఉపాధ్యాయులు రామదాసు, అరుణ జ్యోతి పాల్గొన్నారు.

### రావులపాలెం మండల...
## బిజెపి అధ్యక్షులుగా వెంకటకృష్ణారెడ్డి

**రావులపాలెం జనవరి 04 సూర్య న్యూస్** :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం రావులపాలెం మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా రావులపాలెం గ్రామానికి చెందిన కొవ్వూరు వెంకటకృష్ణారెడ్డి ఏకగ్రీవంగా



ఎన్నికయ్యారు. బిజెపి రాష్ట్ర పతాధికారి గుంటూరు జిల్లా ఇంచార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రావులపాలెం మండలం బిజెపి అధ్యక్ష ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి, ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా ఇళ్ల సత్యనారాయణ సమక్షంలో కొవ్వూరి వెంకట కృష్ణారెడ్డిని అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల ప్రతినిధిగా నరసింహ రాజుని ఎన్నుకోవడం జరిగింది. యువతకు అవకాశాలు ఇవ్వాలనే పార్టీ జాతీయ నాయకత్వం సూచిండంతో ప్రస్తుత అధ్యక్షుడిగా ఉన్న కొవ్వూరి వెంకట కృష్ణారెడ్డిని మరోసారి అధ్యక్షునిగా మండల కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మంచిగంటి రామకృష్ణ, గిద్దా వెంకటేశ్వరరావు, కొవ్వూరి సత్యనారాయణరెడ్డి, నందం శ్రీలక్ష్మి, చింత బ్రహ్మరెడ్డి, గోవిందరావు, శేషరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లూయిస్ బ్రెయిలి జన్మదిన వేడుకలు

**హిందూపూరం జనవరి 04 సూర్య న్యూస్** స్థానిక మహాత్మా గాంధీ ఉన్నత పాఠశాల నందు అంధులకు లీపి కనుగొన్న కీర్తిశేషులు లూయిస్ బ్రెయిలీ జన్మదినోత్సవ వేడుకలు ఆర్యా వైశ్య సంఘము ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంధ విద్యార్థుల కు ఆటల పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అంధ విద్యార్థులు పోటీలలో పాల్గొని గెలుపొందిన వారికి



బహుమతులు అందచేశారు. ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాము ఆధ్వర్యం లో వంద మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు. ఈరోజు రాత్రి భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమం లో లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, మాజీ కాన్సిలర్ రామమూర్తి, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉపాధ్యాయుడు యల్లప్ప, ఉపాధ్యాణీలు మంజుల, శంకరమ్మ,అపర్ణ, తదితరులు పాల్గోన్నారు.

## రైతుల శ్రేయస్సు కోసమే రెవిన్యూ సదస్సులు – ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్

**హొళగుంద జనవరి 4 సూర్య న్యూస్:** మండలంలోని రైతుల శ్రేయస్సు కోసమే రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం వీఆర్వో ఈరన్న అధ్యక్షతన తహసిల్దారు సతీష్ రెవిన్యూ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల ద్వారా రాష్ట్రంలోనే ప్రజలకు రైతులకు రెవెన్యూ సేవలను మరింత




సులభతరం చేయడం కోసం రెవిన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తాసిల్దారు సతీష్, ఎండి హళ్ళి సర్పంచ్ సుధాకర్ అన్నారు .ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సర్వేయర్ లు, సిబ్బంది, గ్రామ పెద్దలు వీర నాగప్ప కూటమి నాయకులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం అందరికీ అందించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యం:ఎమ్మెల్యే మద్దిపాటి

**గోపాలపురం జనవరి 04 సూర్య న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే మద్దిపాటివెంకటరాజు తెలిపారు. శనివారం మండలంలో కోటి 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రారంభోత్సవాలు చేపట్టారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడుతూ గ్రామీణ పల్లె ప్రాంతాల అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మండలంలో సిమెంట్ రోడ్లు 2,096 మీటర్లు ప్రారంభించారు. సంజీవపురం పంచాయతీ. రేగుల గుంట నుండి బుచ్చిపాలెం వరకు, 250 మీటర్లు రూ.15 లక్షల, నందిగూడెంలో సిసి రోడ్డు 230 మీటర్లు, రూ. 10 లక్షలతో, కొవ్వూరుపాడు సిసి రోడ్డు 230 మీటర్లు రూ 10 లక్షలతో, వాదాలకట సిసి రోడ్డు,395 మీటర్లురూ .15 లక్షలతో, గోపాలపురం బీసీ,ఓసి ఏరియాలలో సిసి రోడ్లు140 మీటర్లు,332 మీటర్లు, రూ 25 లక్షల రూపాయలతో, బీమో లు గ్రామంలో సిసి రోడ్డు 400 మీటర్లు రూ 15 లక్ష రూపాయలతో, గోపాలపురం ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ .15 లక్షల నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలల కాలంలో సుమారు 52 కోట్ల రూపాయలతో



అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మహాత్మ గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యంని నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్, సమిష్టి కృషితో గ్రామీణ పల్లె ప్రాంతాలలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. విజన్ 2047 సంవత్సరానికి స్వాతంత్రం వచ్చి వంద సంవత్సరాలు, అన్ని రంగాలలో అభివృద్ధి వైపు దూసుకుపోతుందని అన్నారు. గోపాలపురం జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ భోజన పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే. మద్దిపాటి. ఎన్డీఏ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ త్రిమూర్తులుసమిష్టి కృషి అన్నారు. .విద్యార్థులకు సంపూర్ణ పోషకాహారం అందించాలన్నారు. ఈ బాధ్యతఉపాధ్యాయులపై ఉందని అన్నారు. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వల్ల బడి మానివేసే విధానాన్ని స్వస్తి పలికేందుకు రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం కళాశాల విద్యార్థులకు అందించడం శుభసూచకం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దొడ్డిగర్ల సువర్ణ రాజు, మండల తాసిల్దార్ కే అజయ్ బాబు, ఎంపీడీవో బిఎస్ఎస్ శ్రీనివాస రావు, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పిటిసి కాకులపాటి లలిత, టిడిపి మండల అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొర్లపాటి రాము, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు పోసిన గణపతి, వడ్లమూడి రమేష్, జేష్ట శ్రీధర్, భూ రెడ్డి వాసు, ,జేష్ట శ్రీనివాసరావు, పదమటి శ్రీనివాసరావు, ఎంఈఓ జి శ్రీనివాసరావు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.